Email : telanganaveenaoffcial@gmail.com

Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..




epaper.telanganaveena.com | గురువారం మార్చి 2025 | సంపుటి :2 | సంచిక: 176 | హైదరాబాద్ | పేజీలు: 8 | రూ.3/-



# రూ. 3,04,965 బడ్జెట్ కోట్లతో

తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు

మూల వ్యయం రూ.36,504 కోట్లు

రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు

## ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క

**హైదరాబాద్,మార్చి19 తెలంగాణ వీణ:**

2025-26 వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క శాసనసభలో ప్రవేశపెట్టారు. మొత్తం రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను రూపొందించారు. అలాగే 2024-25 తెలంగాణ తలసరి ఆదాయం రూ.3,79,751 కోట్లు కాగా.. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లుగా ఉంది. మూల వ్యయం రూ.36,504 కోట్లుగా ఉంది. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గత ఏడాది ఫిబ్రవరిలో తొలిసారిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. అయితే ఈ బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేసింది. అన్ని సంక్షేమమే తమ ధ్యేయంగా ముందుకు సాగింది. రాష్ట్రంలో రైతులకే కాకుండా ఇతర రంగాల వారికి కూడా అధిక బడ్జెట్‌ను కేటాయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క తన ప్రసంగంలో వెల్లడించారు. మరి ఈ బడ్జెట్‌లో ఏ రంగానికి ఎంత బడ్జెట్ కేటాయించారో చూద్దాం..



### ఏ రంగానికి ఎంత బడ్జెట్?

- రెవెన్యూ విభాగంలో 10,954 గ్రామస్థాయి పోస్టులు
- జనవరి 26 నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీప్రక్రియ మొదలు
- 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేడెట్ స్కూల్స్
- హాస్టళ్లలో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మొటిక్ చార్జీలు 200 శాతం పెంపు

| | | | |
|---|---|---|---|
| ఎకరానికి రైతుభరోసా రూ.12వేలు | రూ.22,500 కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం | హోంశాఖ రూ.10,188 కోట్లు | పర్యాటక శాఖ రూ.775 కోట్లు |
| రైతు భరోసా: రూ. 18,000 కోట్లు. | నియోజకవర్గానికి కనీసం 3500 ఇళ్ల నిర్మాణం | పరిశ్రమల శాఖ రూ.3527 కోట్లు | ఎస్సీ సంక్షేమం రూ.40,232 కోట్లు |
| వ్యవసాయ రంగానికి: రూ.24,439 కోట్లు | అనుకుని హైదరాబాద్ నాలుగువైపులా శాటిలైట్ టౌన్‌షిప్‌లు | మైనారిటీ సంక్షేమం రూ.3591 కోట్లు | ఎస్టీ సంక్షేమం రూ.17,169 కోట్లు |
| రైతుకూలీ సంక్షేమానికి ఇందిరమ్మ ఆత్మీయభరోసా కింద రూ.12వేలు | రూ.2 లక్షలలోపు రైతురుణాలు మాఫీ చేశాం | చేనేత రూ.371 కోట్లు | బీసీ సంక్షేమం రూ.11,405 కోట్లు |
| సన్నవడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తున్నాం | 25.35 లక్షల మంది రైతులకు 20,616 కోట్లు మాఫీ | ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రూ.774 కోట్లు | పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి రూ. 31605 కోట్లు |
| ఆయిల్‌పామ్ సాగు పెంచేందుకు సబ్సిడీలు | క్రీడలు రూ.465 కోట్లు | విద్యుత్ శాఖ రూ.21,221 కోట్లు | మహిళా శిశుసంక్షేమం రూ.2862 కోట్లు |
| త్వరలో 14,236 అంగన్‌వాడీల పోస్టుల భర్తీ | అడవులు.. పర్యావరణం రూ.1023 కోట్లు | వైద్యం, ఆరోగ్యం రూ.12,393 కోట్లు | పశుసంవర్ధక శాఖ రూ.1674 కోట్లు |
| గృహజ్యోతి పథకంతో 50 లక్షల కుటుంబాలకు లబ్ధి | దేవదాయ శాఖ రూ.190 కోట్లు | మున్సిపల్ పట్టణాభివృద్ధి 17,677 కోట్లు | పౌరసరఫరాల శాఖ రూ.5734 కోట్లు |
| | | నీటి పారుదల శాఖ రూ. 23,373 కోట్లు | విద్యాశాఖ రూ.23,108 కోట్లు |
| | | రోడ్లు, భవనాల శాఖ రూ. 5907 కోట్లు | |

## మూడోసారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉంది

## కాంగ్రెస్ ప్రభుత్వం జవాబుదారీతనంతో పనిచేస్తుంది

## బీఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించింది: భట్టి

2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క తెలంగాణ శాసనసభలో ప్రవేశపెట్టారు. మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నారు భట్టి. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ప్రజా ప్రయోజనాలే ధ్యేయంగా.. పారదర్శకత, జవాబుదారీతనంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సారానికి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. సంక్షేమం, అభివృద్ధిని రూ.3527 కోట్లు సమపాళ్లల్లో రంగరించి జోడు గుర్రాల తరహాలో సుపరిపాలన రథాన్ని పరుగులు పెట్టించడంతో సఫలీకృతమయ్యామన్నారు. అంబేద్కర్ సూచనలను అనుసరిస్తూ ప్రజాపాలన చేస్తున్నామన్నారు.

మిగతా 2 లో

# బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ

## బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శలు

**హైదరాబాద్,మార్చి19తెలంగాణ వీణ**



తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు- అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు. ఇక, బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళ్లు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదు.. రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారు.. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. కాగా, గత పదేళ్లలో కావాల్సిన నిధులు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం.. అవగాహన రాహిత్యం వల్ల కాంగ్రెస్ చేతగాని తనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు అని మండిపడ్డారు. ఎండిపోయిన లక్ష ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

## ఫ్లోరిడా సముద్ర జలాల్లో దిగిన డ్రాగన్ క్రూ కాప్సూల్

## వైద్య పరీక్షల కోసం తరలింపు

**ఫ్లోరిడా,మార్చి19 తెలంగాణ వీణ:**



ఇన్నాళ్లుగా యావత్ ప్రపంచం ఎదుర్కొన్న ఉత్కంఠకు శుభం కార్డు పడింది. 9 నెలలుగా అంతరిక్షంలో చిక్కుకుపోయిన వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్‌మోర్ సురక్షితంగా భూమి మీద దిగారు. భారత కాలమానం ప్రకారం తెల్లవారుజామున 3.27 గంటల సమయంలో వారు ప్రయాణిస్తున్న డ్రాగన్ క్రూ కాప్సూల్ ఫ్లోరిడా తీరానికి సమీపంలోని సముద్రజలాల్లో పారాషూట్‌ల సాయంతో సురక్షితంగా దిగింది. సునీతా, బుచ్‌లతో పాటు మరో ఇద్దరు వ్యోమగాములు కూడా వచ్చారు తొలుత సునీతా, బుచ్‌ను నాసా సిబ్బంది

మిగతా 2 లో

## సిఎం రేవంత్‌ను సన్మానించిన మాదిగ సంఘాలు

## సుప్రీం తీర్పును తొలిసారిగా అమలు చేసిందే తెలంగాణ

## సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి


**హైదరాబాద్,మార్చి19 తెలంగాణ వీణ:**

ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రికి మాదిగ సంఘాల నేతలు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం



మిగతా 2 లో



# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

## నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయింది

## అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్ప

## బడ్జెట్‌పై ఘాటు విమర్శలు చేసిన కెటిఆర్

**హైదరాబాద్,మార్చి19(తెలంగాణ వీణ):**

ఒక్క మాటలో ఈ బడ్జెట్ గురించి చెప్పాలంటే.. ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్‌లా ఉందని అంటూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ విమర్శలు గుప్పించారు. నీ తెలివి తక్కువ తనం వల్ల, నెగిటివ్ పాలిటిక్స్ వల్ల ఆదాయం తగ్గిపోయిందని సిఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి నేరుగా విమర్శలు చేశారు.

మిగతా 2లో...

Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..

# సంపాదకీయం

# ప్రజల్లో తగ్గుతున్న కొనుగోలు శక్తి

పెరుగుతున్న ఆర్థిక మాంద్యం, ధరల పెరుగుదలకు తోడు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేకపోవడంతో నిరుద్యోగం తాండవిస్తోంది. దీనికితోడు ప్రల కొఉగోలు శక్తి పూర్తిగా సన్నగిల్లుతోంది. గ దశాబ్దంలో పేదలు బరీ పేదలుగా మారారు. పెద్దలు మరింత పెద్దపెద్ద భవంతులకు చేరుతున్నారు. వారికి డబ్బులు సమకూరుతోంది. ముఖ్యంగా దిగువ మధ్యతరగతి ప్రజలు మరింత పేదలుగా మారుతున్నారు. నిత్యాసవసర వస్తువులను కొనుగోలు చేసే శక్తి సన్నగిల్లుతోంది. ఇదంతా కూడా ఆర్థిక సంక్షోభానికి పరాకాష్టగా చూడాలి. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర భారత్,ఆ తరువాత వికసిత్ భారత్ అని చెబుతూ, ఆర్థికంగా భారత్ బలోపేతంగా మారిందని నమ్మబలుకుతున్నారు. గ్రామాల్లో పేదల స్థితిగతులు మరితం దుర్భరంగా మారయి, మధ్యతరగతి ప్రజలు తిండికి, వైద్యానికి కూడా నోచుకోవడం లేదు. ఆస్పత్రుల బిల్లులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగాయి. ప్రభుత్వం వూద్యం అందడం లేదు. కరోనా అనంతరం మళ్లీ ఆదాయాలు పుంజుకొని అభివృద్ధి ఉరకలు వేస్తుందన్న గారడీ మాటలను ప్రజలు నమ్మడం లేదు. గతంలో క్షీణించిన వృద్ధి రేటు తిరిగి పెరుగుతూ పోతుందన్నారు. బిజెపి పాలనలో భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టదిశగా పరిణామం చెందుతోందన్నారు. అంటే కొద్దిమంది సంపన్నుల సంపద పెరుగుతోందనీ అత్యధికులుగా వున్న మధ్యతరగతి, పేదలు ఇంకా కునారిల్లుతున్నారని గుర్తించడం లేదు.ప్రపంచంలో పేదరికం తగ్గింపు కోసం అనేక దేశాల్లో ఆయా ప్రభుత్వాలు ఆర్థిక విధానాలను రూపొందిస్తున్నాయి. అయితే ముఖ్యంగా సోషలిస్టు దేశాలు ఆదాయ అంతరాల తగ్గింపు కోసం కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా సంపద పోగు పడుతున్న వారి నుండి అధిక పన్నులు వసూలు చేయడం, మధ్య, అల్పాదాయ వర్గాల వారికి ప్రభుత్వ తోడ్పాటు పెంచడం వంటి విధానాలు అనుసరిస్తున్నాయి. ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వరంగ పాత్రను పెంచుతున్నాయి. ఇంకొన్ని దేశాల్లో ఆదాయంలో పన్ను చెల్లింపు వాటాను కొలబద్దగా తీసుకొని, అధికాదాయ వర్గాలవారి నుండి ఎక్కువగా వసూలు చేస్తున్నారు. అంతరాల తగ్గింపు లక్ష్యంగా వివిధ చర్యలు చేపడుతున్నారు. అందుకు భిన్నంగా నరేంద్ర మోడీ పాలనలో సంపన్నులపై విధించే కార్పొరేట్ పన్ను తగ్గించారు. వారు బ్యాంకులకు చెల్లించవలసిన లక్షల కోట్ల రూపాయల రుణాన్ని మాఫీ చేశారు. ప్రోత్సాహకాల పేరిట కేంద్ర బడ్జెట్‌లో ఏటా లక్షల కోట్ల రూపాయలు కుమ్మరిస్తున్నారు. మరోవైపున మధ్యతరగతి వారిపై విధించిన ఆదాయ పన్ను ఖజానాకు ఏడాదికేడాది ఎక్కువగా పోగుపడుతోంది. ఇక పేదలను ఎంతలా దిగజార్చుతున్నదీ అందరికీ తెలిసిన విషయమే! ప్రభుత్వ విధానాలే ఆదాయ అంతరాల పెరుగుదలకు కారణం కనుక వాటిని మార్చాల్సిందే. అందుకు బలమైన ప్రజా ఉద్యమాలు కావాలి. తాజా ఆదాయ అంతరాల నివేదిక ఈ విశ్లేషణ ఎంత సత్యమో విదితపరుస్తోంది. దేశంలోని సంపన్నులు జాతీయాదాయంలో తమ వాటాను గణనీయంగా పెంచుకుంటుంటే గ్రామీణ, అల్పాదాయ వర్గాల ప్రజలు అత్యవసర సేవలు, విద్య, ఆరోగ్య రక్షణ, ఆర్థికావసరాలు పరిమితంగానే పొందగలుగుతున్నారని ఆర్థిక సర్వేలు హెచ్చరిస్తున్నాయి. వరల్డ్ ఇనీక్వాలిటీ- డాటాబేస్ (విడ్) ప్రకారం 2023లో దేశంలో అత్యంత సంపన్నులైన ఒక శాతం ప్రజలు 22.6 శాతం జాతీయాదాయంపై ఆధిపత్యాన్ని చెలాయించారని పేర్కొంది. దేశంలో ఓ మోస్తరు సంపాదన కలిగిన 40 శాతం జనాభా వాటా జాతీయాదా యంలో 43.9 నుండి 46.6 శాతం వరకూ ఉన్నదని కుటుంబ సర్వేలు తెలిపాయి. అయితే విడ్ అంచనాల ప్రకారం జాతీయాదాయంలో మధ్య తరగతి ప్రజల వాటా గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం దేశంలో ఆదాయ అంతరాలు 1950వ దశకంలో కంటే అధికంగా ఉన్నాయని పీపుల్ రిసెర్చ్ ఆన్ ఇండియాస్ కన్స్యూమర్ ఎకానమీ (ప్రైస్) సంస్థ ఇటీవల విడుదల చేసిన పత్రంలోని సమాచారం ఆందోళన కలిగిస్తోంది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ అప్లయిడ్ ఎకనమిక్ రిసెర్చ్, ప్రైస్ తదితర సంస్థలు నిర్వహించిన కుటుంబ ఆదాయ సర్వేల ఆధారంగా ఈ పత్రాన్ని రూపొందించారు. అంటే ఆదాయ అంతరం అంతకంతకూ పెరిగిపోతోందన్నమాట. ప్రజలు ఆదాయం కోల్పోవడంతో ఉచిత పథకాల కోసం ఎగబడుతున్నారు. తమ కులాలకు, వర్గాలకు ఫలానా పథకం వర్తించలేదని గగ్గోలు చేస్తున్నారు. గతంలో వీరంతా ఇలాంటి పథకాల జోలికి రాలేదు. కానీ సంక్షోభం కారణంగా వీరంతా కొనుగోలు శక్తిని కోల్పోయారు. జనాభాలో చివరి 50 శాతంగా ఉన్న పేదలు, అల్పాదాయ వర్గాల ప్రజలు జాతీయాదాయం లో 25.5 నుండి 15.8 శాతం మధ్య ఆదాయ వాటాను కలిగి ఉన్నారని కుటుంబ సర్వేలు తెలిపాయి. కాబట్టి జాతీయ అంతర్జాతీయ నివేదికలు వేటిని పరిశీలించినా అదానీ, అంబానీ, టాటా, బిర్లా వంటి శత కోటీశ్వరుల సంపద పెరగడం, పేదలు మరింత నిరుపేదలవుతున్న వాస్తవాన్ని నివేదిస్తున్నాయి. ఇది ముమ్మాటికీ నిజం. కూలీనాలీ చేసుకునే వారు ఉన్నంతలో పస్తులు లేకెండా గడుపుతున్నారు. అఇతే పేదలు, మధ్యతరగతి ప్రజలు ఎటూ తేల్చుకోలేక నలిగిపోతున్నారు.

# రూ. 3,04,965 కోట్లతో బడ్జెట్‌ను

మొదటిపేజీ తరువాయి

అధికారాన్ని హోదాగా భావించకుండా ప్రజల జీవన స్థితిగతులను మెరుగుపరుస్తున్నామని తెలిపారు. గత పదేళ్లలో విధ్వంస పాలన సాగిందని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో ఆర్థిక వ్యవస్థను భ్రష్టుపట్టించారని మండిపడ్డారు. తమ ప్రభుత్వంపై నిరాధార విమర్శలు చేస్తున్నారన్నారు. సొంత మీడియాలో అబద్ధపు వార్తలతో ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు వాస్తవాలను తెలియజేయడం తమ బాధ్యత అని చెప్పుకొచ్చారు. సమ్మిళిత అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్నామని మంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. వరి బోనస్ కింద రూ.1,206 కోట్లు చెల్లించామన్నారు. ధాన్యం కొనుగోళ్లకు రూ.12,511 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. త్వరలో 14,236 అంగన్వాడీ పోస్టుల భర్తీ చేస్తామని ప్రకటించారు. హైదరాబాద్‌ను విశ్వనగరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. విద్యా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని తెలిపారు. విద్యారంగంలో ఎన్నో మార్పులు తీసుకొచ్చామని. విద్యావ్యవస్థ బలోపేతానికి యంగ్ ఇండియా స్కిల్ వర్సిటీని తీసుకొస్తున్నామన్నారు. 58 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నామని.. కులమతాలతో సంబంధం లేకుండా ఇంటిగ్రేటెడ్ సూళ్లలో బోధన ఉంటుందన్నారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండనున్నట్లు తెలిపారు. ప్రతి సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ పథకం అమలులోకి తీసుకొస్తామన్నారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల కోసం రూ.11,600 కోట్లు కేటాయిస్తున్నట్లు మంత్రి భట్టి వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

# ఎస్సీ వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం

ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడంతో ధైర్యం వచ్చింది.. దామోదర రాజనర్సింహ కేబినెట్ సబ్ కమిటీ- ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారని అన్నారు. మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టులో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టీ- పంపిన.. మందకృష్ణతో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీగా చేశాం.బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాడా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూ కి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టీ కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..ఇవాళ్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు- చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటు-ంబానికి ఏం కావాలి అని ఉండదు' అని సీఎం రేవంత్ అన్నారు.

# పాడిపరిశ్రమ ప్రోత్సాహానికి పెద్దపీట

## గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల కేటాయింపు

## అసోంలో రూ. 10,601 కోట్ల పెట్టుబడితోయూరియా కాంప్లెక్స్

## మహారాష్ట్రలో ఆరులేన్ల గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ నిర్మాణం

## కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

న్యూఢిల్లీ,మార్చి19(తెలంగాణ వీణ):

పాడి రైతులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దేశంలో పాల ఉత్పత్తిని, దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులను కేటాయించింది. ప్రధాని మోడీ అధ్యక్షతన బుధవారం జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. దీంతో పాటుగా మరి కొన్ని నిర్ణయాలకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. పాడి పరిశ్రమ, ఎరువుల పరిశ్రమలను బలోపేతం చేయడంతో పాటు- డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించడానికి రూ.16,000 కోట్లకు పైగా పెట్టుబడులకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. దేశంలో పాల ఉత్పత్తిని పెంచడంతో పాటు- దేశీయ పశువుల జాతుల ఉత్పాదకతను పెంచడానికి రాష్ట్రీయ గోకుల్ మిషన్ కింద రూ.3,400 కోట్ల నిధులు కేటాయించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. అలాగే.. అస్సాంలోని నమ్రూప్‌లో రూ. 10,601 కోట్ల పెట్టుబడితో కొత్త బ్రౌన్‌ఫీల్డ్ అమ్మోనియా-యూరియా కాంప్లెక్స్ ఏర్పాటుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని పేర్కొన్నారు. బ్రహ్మపుత్ర వ్యాలీ ఫెర్టిలైజర్ కార్పొరేషన్ లిమిటెడ్ నేతృత్వంలోని ఈ ప్రాజెక్ట్ ఏటా 12.7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేయడం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. ఎరువుల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి ఈశాన్య ప్రాంతంలోని రైతులకు సకాలంలో ఎరువులు అందేందుకు ఇది ఉపయోగపడుతోందన్నారు. పగోట్‌ను మహారాష్ట్రలోని చౌక్‌తో అనుసంధానించడానికి రూ.4,500 కోట్ల పెట్టుబడితో 6 లేన్ల యాక్సెస్-కంట్రోల్డ్ గ్రీన్ ఫీల్డ్ హైస్పీడ్ నేషనల్ హైవే నిర్మాణానికి కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని పేర్కొన్నారు. యూపీఐ లావాదేవీలు రూ. 210 లక్షల కోట్లకు చేరుకున్నాయని కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. రూ. 2 వేలు కంటే తక్కువ విలువ కలిగిన లావాదేవీలకు ఎలాంటి ఛార్జీ లేదని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అయితే ప్రస్తుత యూపీఐ విధానంలో కస్టమర్ బ్యాంక్, ఫిన్‌టెక్ సంస్థ, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్, యాప్ సంస్థ ద్వారా 4 అంచెల్లో లావాదేవీలు జరుగుతున్నాయని వివరించారు. తద్వారా లావాదేవీల్లో చార్జీలను భరించాల్సి వస్తోందని పేర్కొన్నారు. రూ.1,500 కోట్లు ఇన్సెంటివ్ రూపంలో చిన్న లావాదేవీలకు చార్జి లేకుండా చేస్తున్నామన్నారు. మరోవైపు మహారాష్ట్రలో రూ.4,500. 62 కోట్లతో 6 వరుసల గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మించాలని ఈ కేబినెట్ భేటీలో నిర్ణయించినట్లు వెల్లడించారు.ఈ రహదారి సరకు రవాణాలో ఎంతో ప్రయోజనకార ప్రాజెక్టుగా మారనుందని కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# క్షేమంగా భూమ్మీదకు సునీతా విలియమ్స్

జాగ్రత్తగా క్యాప్సూల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం వారిని వైద్య పరీక్షల కోసం స్ట్రెచ్చర్లపై తరలించారు. ఐఎస్ఎస్‌లోని సూక్ష్మస్థాయి గురుత్వాకర్షణ శక్తిలో ఎక్కువ సమయం గడిపినందుకు ఇద్దరు వ్యోమగాములు బలహీనంగా మారారని నిపుణులు చెబుతున్నారు. కండరాలు క్షీణించడం, సరిగా నిలబడలేక బ్యాలెన్స్ కోల్పోవడం వంటి సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. ఇక సునీతా విలియమ్స్ ల్యాండింగ్‌కు సంబంధించి 2013లో వచ్చిన హాలీవుడ్ మూవీ గ్రావిటీ- సినిమాకు గుర్తుకుతెచ్చింది. 2013లో హాలీవుడ్ నుంచి వచ్చిన సైన్స్ ఫిక్షన్ చిత్రం గ్రావిటీ. ఈ సినిమాలో హాలీవుడ్ హీరోయిన్ సాండ్రా బుల్లక్ కథానాయికగా నటించగా.. అల్ఫోన్సో కారోన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా క్లైమాక్స్‌లో సాండ్రా బుల్లక్ అంతరిక్షం నుంచి భూమికి ల్యాండ్ అయిన సన్నివేశం ప్రస్తుతం సునీత విలియమ్స్ ల్యాండింగ్‌ను గుర్తుకుతెస్తుందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఇక ప్రాథమిక వైద్య పరీక్షల అనంతరం వారిని హ్యూస్టన్‌లోని జాన్సన్ స్పేస్ సెంటర్‌కు తరలిస్తారు. అక్కడ కొన్ని రోజుల పాటు వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులు నిశితంగా గమనిస్తారు. వ్యోమగాముల ఆరోగ్య పరిస్థితిని నానా వైద్యులు క్షుణ్ణంగా పరిశీలించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాకే కుటుంబ సభ్యులు వారిని కలుసుకునేందుకు అనుమతిస్తారు. ఇక అంతరిక్షంలో వ్యోమగాముల అనుభవాలను కూడా నాసా రికార్డు చేయనుంది. సుదీర్ఘకాలం అంతరిక్షంలో ఉన్న సమయంలో ఎదురైన సవాళ్లు, అనుభవాలు వంటివన్నీ తెలుసుకుని నాసా అధికారులు రికార్డు చేసుకుంటారు. చివరిగా వ్యోమగాములను తమ కుటుంబసభ్యులను కలుసుకునేందుకు అనుమతి ఇస్తారు. భూమ్మీదకు వచ్చాక తాను ముందుగా కుటుంబసభ్యులతో పాటు పెంపుడు శునకాలను కూడా చూడాలనుకుంటున్నట్టు- సునీతా విలియమ్స్ ఇటీవల పేర్కొన్నారు. గతేడాది బోయింగ్ స్టార్‌లైనర్ వ్యోమనౌకలో ఎనిమిది రోజుల అంతరిక్ష యాత్ర కోసం వెళ్లిన ఇద్దరు వ్యోమగాముల సాంకేతిక సమస్యల కారణంగా అక్కడే తొమ్మిది నెలల పాటు- చిక్కుకుపోయిన విషయం తెలిసిందే.

మొదటిపేజీ తరువాయి

# ఢిల్లీకి మూటలు మోసేలా బడ్జెట్

మీడియా ముందు రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు ఆగమాయ్యాయో చెప్పు. గత బడ్జెట్ సందర్భంగా చెప్పినట్లు మీ బడ్జెట్ అంచనాలకు ఎందుకు చేరుకోలేకపోయింది. నమ్మి ఓట్లేసిన పాపానికి 4 కోట్ల మందిని ముంచిన బడ్జెట్ ఇది అంటూ విమర్శలు చేశారు.. పదేండ్ల ప్రగతి రథచక్రానికి పంక్చర్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇది. రేవంత్ రెడ్డి అసమర్థతకు, చేతగానితనానికి నిలువుటద్దం ఈ బడ్జెట్. వీరి అసమర్థతత, చేతకాని తనం వల్ల ఆకాశం నుంచి పాతాళం వైపు ఆర్థిక వ్యవస్థ పోతున్నదంటే కచ్చితంగా బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకోవాలి. కేసీఆర్ ఏడాదికి రూ. 40 వేల కోట్ల అప్పు జేస్తే రంకెలు వేశారు. కానీ ఇవాళ ఒక్క ఏడాదికి లక్షా 60 వేల కోట్లు- అప్పు చేసి కొత్త ప్రాజెక్టు కట్టలేదు. ఒక్క ఇటు-క పేర్చలేదు. ఒక్క గ్యారెంటీ- కూడా పూర్తిగా అమలుకు నోచుకోలేదు. ఈ బడ్జెట్‌ను చూస్తుంటే లక్షల కోట్ల అప్పు టార్గెట్ కనబడుతున్నట్టు- ఉందని కేటీ-ఆర్ పేర్కొన్నారు. తొండ ముదిరితే ఊరసవెల్లి అవుతదని పెద్దలు చెబుతారు. కానీ ఊరసవెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అయితడని ఈబడ్జెట్ చూసిన తర్వాత అర్థమవుతుంది. సంక్షేమానికి సమాధి.. అభివృద్ధికి అడ్రస్ గల్లంతు.. ప్రజలకు ఇచ్చిన హామీలకు ఘోరీ కట్టి.. పార్టీ కార్యకర్తలకు మాత్రం వీళ్ల అబ్బ సొత్తు.. పప్పుబెల్లం లాగా 6 వేల కోట్లు- పంచి పెడుతారట. కార్యకర్తలకు ఇస్తామంటే చూస్తూ ఊరుకోవడానికి ఈ రాష్ట్ర ప్రజలు సిద్ధంగా లేరు. పప్పుబెల్లంలాగా పంచి పెడుతామంటే.. అది యువ వికాసం కాదు కాంగ్రెస్ వికాసం అయితది అని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌పై బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కెటిఆర్ విమర్శలు గుప్పించారు. బడ్జెట్‌లో తెలంగాణ ఆడబిడ్డకు తీరని అన్యాయం చేశారని ఆయన అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడిన ఆయన కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ-లు గోవిందా అని అర్థమైందని పేర్కొన్నారు. ఏడాది దాటిన ఉద్యోగాల ఊసే లేదని.. బిఆర్ఎస్ హయాంలో వచ్చిన నోటిఫికేషన్లు తామే ఇచ్చినట్లు- కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన తులం బంగారం, మహిళలకు నెలకు రూ.2వేలు, రూ.4వేలు పెన్షన్లు ఇస్తామన్న పాతరేశారని మండిపడ్డారు. కులగణన సర్వే పేరుతో వెనుకబడిన వర్గాలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ ఎజెండా నెరవేర్చాల్సిన సమయం 40 శాతం గడిచిపోయిందని గుర్తు చేశారు. ప్రభుత్వం అందమే సక్కగా లేదు కానీ.. అందాల పోటీ-లు పెట్టేందుకు సిద్ధమవుతున్నారని విమర్శించారు. రంకెలు కాదు రేవంత్ రెడ్డి.. అంకెలు ఎక్కడ పోయినాయి అని ప్రశ్నించారు. ఆకాశం నుంచి బడ్జెట్ పాతాళానికి పడిపోతుందని.. పాలన చేతకాని ప్రభుత్వం.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు.

# కాంగ్రెస్ అసమర్థతతో రైతులకు ఇబ్బందులు

## రేవంత్ కళ్లు తెపిరిపించేందుకు ఎండిపోయిన వరితో వచ్చాం : కేటీఆర్

హైదరాబాద్,మార్చి19(తెలంగాణ వీణ):

సీఎం రేవంత్‌రెడ్డి అసమర్థత పాలనతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని మాజీమంత్రి కేటీఆర్ అన్నారు. రుణమాఫీ కాక, రైతుబంధు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారని కేటీఆర్ అన్నారు. బుధవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. గోదావరి, కృష్ణ నదిలో నీళ్ళు సక్రమంగా వాడుకోలేక పంటలు ఎండబెడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం, రేవంత్ రెడ్డి కళ్ళు తెరిపించేందుకు ఎండిపోయిన వరితో నిరసన తెలుపుతున్నామన్నారు. సకాలంలో వర్షాలు పడ్డాయని.. కానీ ప్రాజెక్టుల్లో నీళ్లు నింపలేదని విమర్శించారు. మేడిగడ్డ ఎండబెట్టి సిగ్గులేకుండా ఇసుక అమ్మకాలు చేస్తోందని ఫైర్ అయ్యారు. 36 శాతం కృష్ణ జాలలు వాడుకోంది గత బీఆర్ఎస్ ప్రభుత్వం అని చెప్పుకొచ్చారు. కిందకి నీళ్లు వదిలి చంద్రబాబు మీద ప్రేమతో ఇక్కడ పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. వరి చెళ్ళలో మేకలు గొర్రెలు మేస్తున్నాయన్నారు. దేవాదుల పంపులు ఆరు కోట్లు ఇస్తే నీళ్ళు వదిలే అవకాశం ఉండేదన్నారు. కానీ అందులో కమిషన్ రాదు కాబట్టి అవి ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతోందని వ్యాఖ్యలు చేశారు. కాలం తెచ్చిన కరువు కాదు ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అంటూ విమర్శలు గుప్పించారు. ఎక్కడెక్కడ లక్షల పంటలు ఎండిపోయాయో ఆ రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చెరువులు నింపలేని తెలివి తక్కువతనం, పాడైన బ్యారేజ్ రిపేర్ చేయకుండా తెలివి తక్కువతనంతో ప్రభుత్వం సిగ్గులేని చర్యలకు పాల్పడుతోందన్నారు. పంటలు ఎండిపోయిన ప్రాంతాల్లో తాము పర్యటిస్తామన్నారు. ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం ఇవ్వాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్ఠిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాయాలి

## పదవ తరగతి విద్యార్థులకు సైకాలజిస్ట్ జ్యోతి రాజా సూచన





**తెలంగాణ వీణ/తార్నాక :**

అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయగలను అనే ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే తప్పకుండా మంచి మార్కులతో ప్రతి ఒక్కరు పాస్ అవుతారని ప్రముఖ సైకాలజిస్ట్ పి జ్యోతి రాజా అన్నారు. బుధవారం లాలాపేట్ లోని మార్కెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెయిన్ బో హెూమ్స్ ప్రోగ్రాం, బ్లూ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు 'భయం వీడితే జయం మనదే' ఉచిత అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు పరీక్షలంటే భయం ఎందుకు ?, మానసిక ఒత్తిడిని ఎలా జయించాలి, చదివింది మరచిపోకుండా ఎలా గుర్తు పెట్టుకోవాలి అనే టెక్నిక్స్ వివరించారు. పరీక్షలను ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై విద్యార్థులకు పలు మెళుకువలను చెప్పారు. మనసులో ఉన్న భయాన్ని తొలగించి, ప్రశాంత వాతావరణంలో ప్రణాళికా బద్ధంగా చదువుకోవాలని ఆమె సూచించారు. జీవితంలో ఇంకా చాలా పరీక్షలను ఎదుర్కోవాలని, ఎప్పుడూ పాజిటివ్ గా ఆలోచనలు ఉండాలని ఆమె విద్యార్థులకు ధైర్యం చెప్పారు. పరీక్షలు అయిపోయే వరకు సోషల్ మీడియా, టీవీ, సినిమాలకు దూరంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ ప్రత్యేక శిబిరంలో బ్లూ ఫౌండేషన్ డైరెక్టర్ వి.క్రాంతి కిషోర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులను అందజేసి ఆల్ ది బెస్ట్ అంటూ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు ఉపయోగపడే చక్కటి టెక్నిక్ లను చెప్పిన సైకాలజిస్ట్ పి. జ్యోతి రాజాను ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏ. ప్రతాప్ రెడ్డి సన్మానించి ధన్యవాదములు తెలిపారు. అనంతరం పదో తరగతి విద్యార్థులందరికీ హాల్ టికెట్ల ను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎయిర్ ఫోర్స్ ఉద్యోగి రాజా నరసింహారావు,జర్నలిస్ట్ నర్సింగ్ రావు, రెయిన్ బో హెూమ్స్ ప్రోగ్రాం, బ్లూ ఫౌండేషన్ సిబ్బంది డానియెల్, అనిత, వసంత, నీలిమ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ చేసిన పరమేశ్వర్ రెడ్డి

**తెలంగాణ వీణ, ఉప్పల్....**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్ రెడ్డి ఆధ్వర్యంలో హబ్సిగూడ ప్రభుత్వ పాఠశాలలలో పదవ తరగతి చదువుతూ ఈ నెల 21వ తారీఖున జరగబోయే పరీక్షలకు పరీక్ష సామాగ్రిని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా విద్యార్థులందరికీ ఎగ్జామ్ పాడ్ పెన్ను పెన్సిల్ షార్ప్నర్ రబ్బర్ స్కేల్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ ప్రిన్సిపల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఉప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ ,డివిజన్ అధ్యక్షులు విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శ ధర్మేంద్ర నాయక్ (ధర్మా), చింతల బాబు, డివిజన్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వాసు నాయక్,మురళీకృష్ణ ముదిరారాజ్ , నర్సింగ్ రావు, రాజన్న,వెంకటేష్, రాజు నాయక్ సాల్మన్ బాబు, జావీద్ గారు,సాయి, షబ్బీర్, సుమన్ నాయక్,సాయి కిరణ్ ,సాయి, ఆది ,గంగాధర్పాల్గొన్నారు.





## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి శ్యాం కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల

**తెలంగాణ వీణ, ఉప్పల్....**

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లూరి శ్యామ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని కార్పొరేటర్ కార్యాలయంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎదుల కొండల రెడ్డి, కోకొండ జగన్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, బాలు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.







## ట్యాంక్ బండ్ పై దొడ్డు కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి...

### తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు, లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 3 తారీఖున దొడ్డి కొమురయ్య గారి జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం ట్యాంక్ బండ్ పైన ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి సామాజిక రాజకీయ స్పృహ ఉండి విద్యావంతులైన యువకులని ప్రజా ప్రతినిధులను చేయాలన్నారు మరియు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తూ మరుగుదొడ్లనీ నిర్మాణం చేయడంలో కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముశాం చంద్రశేఖర్, అచ్చుని మనోజ్, కడం పరమేష్, బంగారు వెంకటేష్ రజక, రవి సాగర్ చాపల, పురుషోత్తం, అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు



## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పని చేసే కార్మికులకు 7వ తేదీ లోపు జీతాలు చెలించాలి.

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాస్

**తెలంగాణ వీణ: బాచుపల్లి**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులకు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతలు సమయానికి రాకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నారని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షాబీర్ అలీని ఏఐటీయూసీ నాయకులు పాలాభిందెల శ్రీనివాస్ వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఉజ్జయిని హరినాథ్ రావు ముఖ్య అధితిగా హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్లో పని చేసే కార్మికులు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రతి నెల జీతం ఆలస్యంగా వస్తుందని వాళ్ళ వారు ఇల్లు కిరాయిలు ఇతర నిత్యావసరాలకు ఇబ్బంది కలుగుతుంది కావున కనీసం ప్రతి నెల 7వ తేదీ లోపు జీతాలు చెల్లించాల్ని డిమాండ్ చేశారు. జీతభాత్యాల, వేతనాల చట్టం ప్రకారం ప్రతి నెల 7వ తేదీ లోపే చెల్లించాలని అన్నారు, సిబ్బంది సంక్షేమం దృశ జీతాలు చెలించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మున్సిపల్ కార్మికులకు చెప్పులు,చీపురులు, మిగతా కిట్ ఇవ్వవాలని వారు కోరారు.



## ఓయూలో విడుదల చేసిన సర్క్యులర్ ను వెంటనే వెనుకకు తీసుకోవాలి

### : ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి

**తెలంగాణ వీణ/ఓయూ:**



ఓయూ లో ఉద్యమాలను నిషేధిస్తూ విడుదల చేసిన సర్క్యులర్ ను తక్షణమే వెనుకకు తీసుకోవాలని ఓయూ ఉపకులపతి యం. కుమార్ ను ఓయూ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి,మార్పు కోసం జరిగిన ఉద్యమానికి ప్రతీక ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ లో ఉద్యమాన్ని నిషేధిస్తే విద్యార్థుల గొంతు నొక్కినట్టే అవుతుందని, విద్యార్థులకు రాజ్యాంగం కల్పించిన భావ ప్రకటన స్వేచ్ఛ ను వ్యతిరేకించే విధానాలను వి సి కుమార్ మానుకోవాలని డిమాండ్ చేశారు. ఓయూ విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి వైస్ ఛాన్సలర్ సమయం ఇవ్వాలని, సమస్యలపై విద్యార్థులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తే ఉద్యమాలు ఎందుకు ఉధృతం అవుతాయని ప్రశ్నించారు. వందేళ్ల చరిత్ర కలిగిన ఉస్మానియా యూనివర్సిటీలో అనేక ఉద్యమాలు జరిగాయని, ఇటువంటి అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా కొట్లడిన చరిత్ర ఓయూ విద్యార్థుల సొంతమని అన్నారు. ఓయూలో అప్రజాస్వామికంగా విడుదల చేసిన సర్క్యులర్ ను తక్షణమే వెనుకకు తీసుకోవాలి అని అన్నారు చేశారు,అరెస్ట్ అయిన విద్యార్థులను తక్షణమే విడుదల చేయాలి అని అన్నారు.

## తెలంగాణ బడ్జెట్ లో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం

### బీసీ ఎస్సీ ఎస్టీ వర్గాల అభివృద్ధికి దిక్సూచి

### యావత్ తెలంగాణ ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించిన రాష్ట్ర రెండో బడ్జెట్

### కూకట్ పల్లి నియోజకవర్గం మాజీ అధ్యక్షుడు ... శేరి సతీష్ రెడ్డి

**తెలంగాణవీణ - కూకట్ పల్లి....**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క నేతృత్వంలో, 2025-26 ఆర్థిక సంవత్సరానికి,బుధవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ,తెలంగాణ ప్రాంత ప్రజల అవసరాలను గుర్తించి, తగిన మేరకు కేటాయింపులు చేయడం హర్షణీయం అని అన్నారు శేరి సతీష్ రెడ్డి. డిప్యూటీ సీఎం, ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్, సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబింబిస్తుందని,ఒక వైపు అభివృద్ధి. మరోవైపు సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ. రాష్ట్ర బడ్జెట్ దిశానిర్దేశం చేసేలా ఉంది అని. రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం చేకూర్చే విధంగా ఉందని. ఉపాధి కల్పనకు ఊతం ఇస్తూ. మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉంది. యావత్ తెలంగాణ సమాజంలో అన్ని వర్గాల ఆకాంక్షలకు అద్దం పట్టేలా బడ్జెట్ను భట్టి విక్రమార్క రూపొందించడం ప్రశంసనీయం అని,సవాళ్ళపై స్వారీ చేస్తూనే. రాష్ట్ర బడ్జెట్ తెలంగాణ ప్రాంత ప్రజల, ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేస్తుంది. అసెంబ్లీ బడ్జెట్ ప్రవేశపెట్టిన భట్టి విక్రమార్క కు, శాసనమండలిలో ప్రవేశపెట్టిన మంత్రి శ్రీధర్ బాబు కి అభినందనలు తెలిపిన కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజి అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి.





తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
హైదరాబాద్

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పలాభిషేకం

**తెలంగాణ వీణ,చేగుంట**

చేగుంట మండల్ హెడ్ కోటర్స్ లో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి కొలుపుల రామస్వామి మాదిగ ఆధ్వర్యంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నకి పాలాభిషేకం చేయడం జరిగింది 30 ఏళ్ల పోరాట ఫలితం ఏ బి సి గా అమలుపరచుకోవడం జరిగింది దానికి మందకృష్ణ మాదిగ అన్న కి కృతజ్ఞతగా పాలాభిషేకం జరపడం జరిగింది. ఆయన పోరాట ఫలితమే ఈరోజు ఏబీసీగా మూడు గ్రూపులుగా ప్రభుత్వం అమలు చేయడం చాలా సంతోషం ఇది కేవలం మందకృష్ణ మాదిగ అన్న వల్లనే సాధ్యమైంది ఈ ఒక క్రెడిట్ మాదిగ అమరవీరులకు అంకితం ఇస్తున్నాం అమరవీరులకు జోహార్ జోహార్ ముఖ్యంగా కొలుపుల రామస్వామి మండల అధ్యక్షుడిగా ఎంతో కృషి చేసినందుకు ఎంఆర్పిఎస్ మండల కమిటీ నాయకులు నీలరాములు శాలువతో సన్మానం చేయడం జరిగిదందిఇందులో పాల్గొన్నవారు కొలుపుల రామస్వామి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు. బక్క సాయి బాబా, మండల కోశాధికారి. మండల సలహాదారులు కోన్ మండల శంకర్. మండల ఉపాధ్యక్షులు నీల రాములు. రాష్ట్ర నాయకులు మద్దూరు కృష్ణ జిల్లా ఎమ్మెస్పీ అధ్యక్షులు మురళి మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కుకునూరు స్వామి మాదిగ, గణేష్, ఉర్య ఆగము, లక్ష్మీనారాయణ, తోట సురేష్, గణేషు, వరిగంటి నరేష్, చిట్టపురం సంజు, యాపర్ల నర్సింలు, తదితరులు పాల్గొనడం జరిగింది



# ముఖ్యమంత్రి చొరవతోనే ఏస్సి వర్గీకరణ బిల్లుకు ఆమోదం

## కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి వజ్రేష్ యాదవ్

**తెలంగాణ వీణ / బోడుప్పల్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చోరువతోనే తెలంగాణాలో కుల గణన, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం లభించిందని బీసీ వర్గాలకు సైతం జనాభా ప్రాతిపాదికన రిజర్వేషన్లు రానున్నాయని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వజ్రేశ్ యాదవ్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ కాలనీల సంక్షేమ సంఘం చైర్మన్ రాపోలు రాములు అన్నారు. అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిసి రిజర్వేషన్ల బిల్లుకు ఆమోదం తెలిపిన నేపథ్యంలో బుధవారం బోడుప్పల్ అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ వర్గాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాకారం చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో ఎస్సీ ఎస్టీ బీసీలకు విద్యా ఉద్యోగం రాజకీయ రంగాల్లో సమన్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తామంతా అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.



# ఘనంగా పద్మశాలి వరల్డ్ పౌండేషన్ రజతోత్సవం

**తెలంగాణా వీణా హైదరాబాద్**

సికింద్రాబాద్ లోని హర హర కళాభవన్ లో గజం నర్సింగ రావు నేతృత్వంలో పద్మశాలి వరల్డ్ పౌండేషన్ రజతోత్సవం ఘనంగా జరిగింది. ముఖ్య అతిధిగా హాజరైన మహిళా కమిషన్ సెక్రటరీ శ్రీమతి పద్మజ రమణ చేతుల మీదుగా 10మంది ఆదర్శ దంపతులకు సన్మానం చేశారు. గ్రేటర్ వారసిగూడ పద్మశాలి సంఘం అధ్యక్షులు బొమ్మ నరేందర్ మాట్లాడుతూ పద్మశాలి లు అన్ని రంగాల్లో దూసుకు పోతున్న, రాజకీయంగా ఎదగలేక పోవడానికి పెట్టుబడి వ్యవస్థ పోవాలన్నారు. చేనేతల కోసం ప్రభుత్వాలు రిజర్వేషన్ కేంద్రం ఏర్పాటు చేయాలనీ నరేందర్ వివరించారు. మహిళా సమస్య లకోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. సావిత్రా బాయి పూలేను ఆదర్శనంగా తీసుకొని మహిళలు ఒక్కటై మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం పోరాడాలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సిరిపురం యాదయ్య కోసం ఉస్మానియా యూనివర్సిటీ ఎన్, సి, సి గేటు ను సిరిపురం యాదయ్య గేటు గా మార్చాలన్నారు..




# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపూర్ పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వీడ్కోలు సమావేశం

**తెలంగాణ వీణ, చేగుంట**

మెదక్ జిల్లా చేగుంట మండలం ఇబ్రహీంపూర్ గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు పదో తరగతి పరీక్షలకు ముందుగా వస్తున్న తరుణంలో తమ పాఠశాలలో వీడ్కోలు సమావేశం ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు వివిధ సాంస్కృతిక సాంప్రదాయ నృత్యాలతో విద్యార్థినీ విద్యార్థుల మాటలతో ప్రధాన ఉపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో పంచుకున్నారు పదవ తరగతి అత్యంత అమూల్యమైనది అని ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు వివరించారు మరియు మంచి మార్కులతో సాధించి గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేశారు పెట్టి ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లతంబర్ రావు ఉపాధ్యాయులు వెంకటేశం మహేందర్ పరంధాములు ప్రసాద్ జ్యోతి కృష్ణవేణి నరేష్ గీత మరియు చౌదరి శ్రీనివాస్ మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు




# టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసిన హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్

## మేమంతా అండగా ఉంటామని భరోసా కల్పించిన అధ్యక్షులు

**తెలంగాణా వీణా హైదరాబాద్**

హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ ఆదివాసి గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ తో కలిసి టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిశారు.ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి .. తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వివరించారు. తనకు జరిగిన అవమానంపై పార్టీ పరంగా అండగా నిలబడాలని కోరారు. స్పందించిన మహేష్ కుమార్ సుధీర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఇప్పటికే పార్టీ సీరియస్ గా ఉందని, సీఎం కూడా ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అధికార యంత్రాంగాన్ని ఆదేశించారని వివరించారు. పార్టీ పూర్తిగా అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని సూచించారు. బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ.గిరిజన మహిళను ఇలా అవమానించడం దారుణమని పేర్కొన్నారు. ఈ సమస్యపై మీరు ఒంటరి అని అనుకోవద్దుని, మేమంతా అండగా ఉంటామని పేర్కొన్నారు. సీఎం ఘటన విషయం మీకు అండగా ఉన్నారని భరోసా కల్పించారు. ఎఐసిసి సెక్రెటరీ చల్లా వంశీచందర్ రెడ్డి ఎమ్మెల్సీ కె శంకర్ నాయక్ ను సాంస్కృతిక సారధి చైర్పర్సన్ వెన్నెల గద్దర్ ను కూడా కలిశారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, కుట్ల నర్సింహా యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ ,నేలపాటి రామారావు, గణేష్ నాయక్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, జానకిరామ్, ఓరుగంటి నరేష్, తొకటి కిరణ్, మహిళా నాయకురాలు పుష్పలీల, లతా గౌడ్, గౌరీ, అనసూయ తదితరులు ఉన్నారు.






# జలమండలి ఉన్నత అధికారులు ఎ ఎం ఎస్ టెండర్లలో పెట్టిన కండిషన్ వల్ల జలమండలి ఆదాయానికి నష్టం జరుగుతున్న పట్టించుకోని అధికారులు

**తెలంగాణ వీణా/హైదరాబాద్**



గత రెండు సంవత్సరాల క్రితం ఎ ఎం ఎస్ (అన్వల్ మెయిన్టేనెన్స్ సర్వీస్) నవంబర్ 2022 న టెండర్ ల ద్వారా దక్కించుకున్న కాంట్రాక్టర్ లు వారి కాంట్రాక్టు కాలపరిమితి ఐపోయి నాలుగు నెలలు గడుస్తున్నా ఈ రోజు వరకు చేసిన పనులకు ఎ ఎం ఎస్ కాంట్రాక్టర్ లకు బిల్లులు చెల్లించలేదు,అలాగే కొంతమంది కాంట్రాక్టర్ లకు నవంబర్ 2022, ఎ ఎం ఎస్ ప్రారంభమైనప్పటినుంచి వారి కాంట్రాక్టు కాలపరిమితి ఐపోయినప్పటికి సప్లమెంటరీ, ఆ తరైజేషన్ అమౌంట్ ఒక్కోకాంట్రాక్టర్ కు లక్షలలో బకాయిలు రావాలని ఇప్పటివరకు సెక్షన్ వారీగా చెల్లించలేదు అని కాంట్రాక్టర్ లు చెపుతున్నారు బకాయిలు చెల్లించకుండా తేది 29 జనవరి,2025 న ఎ ఎం ఎస్ విధానాన్ని కి ఆన్లైన్ టెండర్లకు పిలిచారు టెండర్ లు పెట్టి 50రోజులు గడుస్తున్న జలమండలి లో ఉన్న ఐదు సర్కిల్ లో ఉన్న సెక్షన్ సంఖ్య కు సరిపడ క్వాలిఫైడ్ కాంట్రాక్టర్లు లేకపొడం వల్ల చాల సెక్షన్ లలో వాటర్ సప్లయి మరియు సీవరేజ్ పనులకు చాల టెండర్ లు రికాల్ అవుతున్న జలమండలి ఉన్నత అధికారులు ప్రజాసమస్యలపై దృష్టి పెట్టే త్వరగా పబ్లిక్ కంప్లైంట్స్ ఎప్పటికీ అప్పుడు క్లియర్ చేయాలంటే అధికారులు ఆలోచించాలి,ఒక్క ఏజెన్సీ కి ఒకటే వర్క్ ఇస్తున్నారు అని ఎ ఎం ఎస్ కాంట్రాక్టర్లు అంటున్నారు అలా ఇవ్వడం వల్ల బోర్డు ఆదాయానికి నష్టం జరుగుతుంది ఉ దాహారణానికి ఒక కాంట్రాక్టర్ 20పర్సెంట్ తక్కువకు వేశాడు కానీ ఆ కాంట్రాక్టర్ కి ఆల్రెడీ ఒక వర్క్ టెండర్ లో వచ్చింది అని ఆ కాంట్రాక్టర్ కంటే 10-5 పర్సెంట్ తక్కువ వేసిన కాంట్రాక్టర్ లకు పనులు అప్పజెప్పుతున్నారు అలా చేయడంవల్ల బోర్డు ఆదాయానికి నష్టం జరుగుతుంది అని కాంట్రాక్టర్ లు చెపుతున్నారు కొన్ని సర్కిల్ లో టెండర్ డాక్యుమెంట్స్ ఆన్లైన్ లో జాతపరిచినప్పటికి మి టర్నోవర్ కరెక్ట్ గా లేదని ఆ కాంట్రాక్టరు ఎక్కువ పర్సంటేజ్ కోడ్ చేసిన రిజెక్ట్ చేస్తున్నారు %ఖు% కాంట్రాక్టర్ కంటే అతి తక్కువ పెర్సెంటేజ్ కోడ్ చేసిన వారికి పనులు ఆప్ప జె ప్తున్నారు అని కాంట్రాక్టర్ లు చెప్పుతున్నారు కావాలంటే పై తెలిపిన వాటి పై జలమండలి ఎం డి గారు అలాగే ఈ డి గారు ఎంక్వైరీ చేయాలని కాంట్రాక్టర్ లు చెపుతున్నారు పై విషయాలను మీడియా ద్వారా జలమండలి ఎం డి గారికి తెలుపుతున్నాం.

# విద్యారంగ అభివృద్ధికి 15 శాతం నిధులు కేటాయించాలి

## టి ఎస్ యు టి ఎఫ్ మేడ్చల్ జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్

**తెలంగాణవీణ - కూకట్ పల్లి...**



బడుగు ,బలహీన వర్గాల ఎస్సి ఎస్టి,బిసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి విద్యా శాఖకు కేటాయించిన నిధులు ఏమాత్రం సరిపోవు,విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 15 శాతం నిధులు కేటాయించాలని తెలిపారు టి ఎస్ యు టి ఎఫ్ మేడ్చల్ జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్. 2025 - 26 సంవత్సరానికి గాను బుదవారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో, ఈ సంవత్సరం రూపాయలు మొత్తం 3,04,965 కోట్ల బడ్జెట్ లో, విధ్యా శాఖకు కేటాయించింది అందులో 7.57 శాతం మాత్రమే అని,అదే గత సంవత్సరం రూపాటలు 2,74,058 కోట్ల బడ్జెట్ లో విద్యకు కేటాయించింది రూ 21292 కోట్లు 7.77 శాతం అది గత ఏడాది కంటే తగ్గించడం జరిగిందనిఅంకెల్లో రూ 1816 కోట్లు పెరిగినట్లుగా ఉన్నప్పటికీ, శాతాల్లో చూస్తే మాత్రం గత సంవత్సరం కంటే తగ్గించి కేటాయించడం జరిగిందని తెలిపారు,విద్యాశాఖ పరిధిలో ఉన్న, 26,067 పాఠశాలలను పక్కన పెట్టి, ఈ ప్రభుత్వం రెసిడెన్షియల్, యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ గురించి మాత్రమే ఆసక్తి చూపెడుతుందని,గురుకులాల్లో చదివేది 5.5 లక్షల మంది మాత్రమే. ప్రభుత్వ, జిల్లాపరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో చదివే విద్యార్థులు 16 లక్షల మంది పేద విద్యార్థులు. వారిలో అత్యధికులు బడుగు ,బలహీన వర్గాల ఎస్సి ఎస్టి,బిసి వారు మరియు బాలికలు. వీరికి నాణ్యమైన విద్య అందించడానికి ఈ కేటాయింపులు ఏమాత్రం సరిపోవు,విద్యాశాఖ పరిధిలోని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు, మెరుగైన మధ్యాహ్నభోజనం అందించేందుకు, నాణ్యమైన విద్యను అందించడానికి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా, విద్యకు 15 శాతం నిధులు కేటాయించాలని,టి ఎస్ యు టి ఎఫ్ మేడ్చల్ జిల్లా కోశాధికారి గొడుగు శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కొరారు.

# బి.సి రిజర్వేషన్లు పెంచడం అభినంద నీయం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సన్మానించిన బి.సి ఉద్యోగుల సంఘం

## బి.సి ఉద్యోగుల సంఘం డైరీని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**తెలంగాణా వీణా హైదరాబాద్**

అసెంబ్లీలో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్ పెంపు బిల్లును రాష్ట్ర శాసనసభ ఏర్పాటు పట్ల రాష్ట్ర బి.సి ఉద్యోగుల సంఘం హర్షం వ్యక్తం చేసింది.ఈ మేరకు ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యం.చంద్రశేఖర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి రమాదేవి,వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్,అసోసియేట్ ప్రెసిడెంట్ రామరాజు వర్మ,సలహాదారులు సుంకరి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు నారాయణ, యాదగిరి, సుంకరి కృష్ణ,శేషాచారి,దొంతి ప్రసన్న కుమార్,సీతారాం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి లను కలసి కృతజ్ఞతలు తెలిపారు.ఇదొక చారిత్రాత్మకమైన ఘట్టంగా వారు వర్ణిస్తూ ఇదే నిర్ణయాన్ని దేశ వ్యాప్తంగా అమలు పరిచేలా వత్తిడి తేవాలని వారు కోరారు.ఇవే రిజర్వేషన్లను ఉద్యోగ,ఉపాధ్యాయ పదోన్నతులలో కుడా అమలు పరచాలని వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు.ఈ సందర్భంగా బి.సి.ఉద్యోగుల సంఘం రూపొందించిన 2025 డైరీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,సీనియర్ కాంగ్రెస్ నేత వి. హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే కృష్ణారావు పై తప్పుడు ఆరోపణలు చేస్తే

# సహించేది లేదు

# ఖబడ్దార్ యుగంధర్ రెడ్డి

**తెలంగాణవీణ – కూకట్ పల్లి...**

నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు కూకట్ పల్లి ఎస్సి సెల్ నాయకులు, కూకట్ పల్లి నియోజకవర్గం బిఆర్ యస్ పార్టీ, యస్ సీ సెల్ అధ్యక్షుడు బొట్టు విష్ణు, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు దర్శనం శాఖయ్య మరియు యస్ సీ సెల్ నాయకులు. కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాది రెడ్డి యుగంధర్ రెడ్డి పై మండి పడ్డారు, ఈ సందర్భంగా వారు ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, కూకట్పల్లి నియోజకవర్గంతో ఏమాత్రం సంబంధం లేని నువ్వు, నీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సైతం ఏ నాడు కూకట్ పల్లి ప్రజలకు సేవ చేసింది లేదు అని, కనీసం ఈ నియోజకవర్గంలో ఏ నాడు నివాసం ఉన్నది కూడా లేదు. కేవలం రాజకీయాల కోసం రోజు, సోషల్ మీడియాలో ఉండటం కోసం, నోటి కొచ్చినట్లు వాగుతూ, ప్రతిపక్ష పార్టీ నాయకులపై బురద జల్లుతూ, పబ్బం గడుపుకుంటున్న విషయం అందరికీ తెలిసిందే అని. గత ముప్పయి ఐదు ఏళ్లకు పైగా, ఉమ్మడి ఖైరతాబాద్ నియోజకవర్గం మొదలుకొని, కూకట్పల్లి నియోజకవర్గం వరకు ప్రజలకు అందుబాటులో ఉంటూ, సేవలు అందిస్తున్న మాధవరం కృష్ణారావు పై తప్పుడు కూతలు కూస్తే చూస్తూ ఊరుకోం. నీలాంటి వాళ్ళు ఎందరో ఆయనపై అభాండాలు వేసి అభాసుపాలు కావడమే కాకుండా, రాజకీయాల్లోనుంచి కనుమరుగయ్యారనే విషయం గుర్తిస్తే మంచిది అని. బండి రమేష్ చెప్పాడని ఏదో ఒకరకంగా ఏమ్మెల్యే పై విమర్శలు చేయడం, ఆధారాలు లేని అభాండాలు వేయడం వంటి, చీప్ పాలిటిక్స్ చేసి ఏమీ సాధించలేరు అని . గతంలో నాటి ఎంపీ, నేటి ముఖ్యమంత్రి మొదలు కొని, నాటి బీజేపీ అధ్యక్షుడు, నేటి కేంద్ర మంత్రి వరకు ,కూకట్పల్లి నియోజకవర్గంలో ఏదో జరిగిపోతుందని ఆరోపణలు చేసి రాజకీయ పబ్బం గడుపుకున్నారు. అంతే కానీ ఏ నాడు ఇక్కడి ప్రజలకు వారు చేసింది ఏమీ లేదు. నియోజకవర్గం సమస్యలపై ఏమాత్రం అవగాహన లేని వారు, కేవలం తమ పబ్బం గడుపుకోవడానికి వసూళ్ల కోసం వారి ఉనికి కోసం చేసే, ఆరోపణలను ఇక్కడి ప్రజలు ఎవరు నమ్మరు. యుగంధర్ రెడ్డి గుర్తు పెట్టుకో ,ఇక మీదట నీవు నీ ఇంచార్జీ బండి రమేష్, మీ కాంగ్రెస్ నాయకులు నియోజక వర్గంలో చేసే అరాచకాలు, వసూళ్ల బయట పెట్టీ మీరు నివసించే నియోజక వర్గంకు తరిమి



కొట్టే రోజు దగ్గర లోనే ఉంది అని గుర్తుంచుకో అని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ కి నాయకులు లేరు కాబట్టి ,మీ లాంటి వలస నాయకులను అరువు తెచ్చు కొంటుంది.కానీ మాకు స్థానికంగా బలమైన నాయకత్వం ఉంది.వలస నాయకులు జంపింగ్ జిలానీల అయిన మీ ఇద్దరు, మీరు నివాసం ఉండే ప్రాంతంలో రాజకీయం చేసుకోండి. మా కూకట్ పల్లి కి సేవ చేసేందుకు 35 యేండ్లు గా మా ఎమ్మెల్యే ఉన్నారు, ఇప్పటికే ప్రజలు ఓటు ద్వారా మిమ్మల్ని చీ కొట్టారు అయిన మీకు బుద్ధి రాలేదు.ఇంకోసారి మా కూకట్ పల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై తప్పుడు ఆరోపలు చేస్తే ఊరుకోమని, తగిన బుద్ధి చెపుతామని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గ ఎస్సీ సెల్ నాయకులు రత్నం. ఎడ్ల ప్రభాకర్. కృష్ణ. దగ్గుపాటి వెంకటేష్. పుట్టపాగ మధు. మల్లేష్, సమేల్. నాగరాజు, కృష్ణ, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్య ప్రగతికి పునాది

"స్ఫూర్తిదాయకంగా పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశ

**తెలంగాణా వీణా హైదరాబాద్**

పాఠశాల విద్య ప్రతి మనిషి ప్రగతికి బలమైన పునాది అని, ఈ దశలో విద్యార్థులు పరిశ్రమకు, సహనానికి, ఏకాగ్రతకు ఎంత అలవాటు పడితే అంత గొప్ప వాళ్ళుగా ఎదుగుతారని సారంగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ సల్ల సత్యనారాయణ అన్నారు. పాఠశాలలో జరిగిన పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏమీ ఎరగని పసిపాపల్లా పాఠశాలలో చేరిన మీరు చదువు, సంస్కారం అనే కవచాలతో సమాజంలో అడుగుపెడతారని ఆయన విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. పదవ తరగతి, 9వ తరగతి విద్యార్థులు తమ పాఠశాల జీవితం గురించి, ఉపాధ్యాయులు చూపించిన అభిమానం గురించి ఉద్వేగంగా మాట్లాడారు. నిర్భయంగా, ప్రశాంతంగా, ఉత్సాహంగా పరీక్షలు రాయాలని, తల్లిదండ్రులు , ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు గర్వించేలా ఫలితాలు తీసుకురావాలని ఉపాధ్యాయులందరు విద్యార్థులకు బోధించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి సంస్థ పక్షాన విద్యార్థులకు సర్టిఫికెట్ ఫైల్స్ ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, డి గోపాల్, మహమ్మద్ జావిద్, స్వరూప, ఘనపురం దేవేందర్, డాక్టర్ గంగాధర్, కృష్ణంరాజు, అనిత, లలిత, శ్రీలత, సుజాత, విద్యాసాగర్, విద్యార్థులు పాల్గొన్నారు.



## బడ్జెట్ లో విద్యారంగానికి చిన్న చూపు.

### అలివేలి రాజు ఏబీవీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ.

**తెలంగాణ వీణ/ఓయూ:**

తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2025-2026 సంవత్సరానికి గాను ఈ రోజు 3,04,965 కోట్లతో ఉప ముఖ్యమంత్రి బడ్జెట్ ప్రవేశ పెట్టారు. ఇందులో విద్యారంగానికి చిన్న చూపు చూపించి 23,108 కోట్ల రూపాయలు కేటాయించారు ఇది పూర్తి బడ్జెట్ లో కేవలం 7.5 శాతం మాత్రమే విద్యారంగానికి పెద్ద పీట వేస్తాం విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని మేనిఫెస్టువల్ లో విద్యకు బడ్జెట్ లో 15% నిధులు కేటాయిస్తామని విద్యార్థులకు హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు ఏం సమాధానం చెప్పుతుందో విద్యార్థులకు తెలియజేయాలి.



## ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు అప్రజాస్వామికంగా నిరసనలను నిషేధిస్తూ జారీ చేసిన సర్క్యులర్ ను వ్యతిరేకిస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో సంతకాల సేకరణ.

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు జారీ చేసిన సర్క్యులర్ నీ వ్యతిరేకిస్తూ వివిధ కళాశాలలో సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ విశ్వవిద్యలయాలు విజ్ఞానికే కాదు సామాజిక స్ఫూర్తికి కేంద్ర బిందువు లాంటివి.గ్రామీణ నేపథ్యం నుండి మొదలుకుంటే రాష్ట్ర స్థాయి ,జాతీయ స్థాయి సమస్యలకు ప్రశ్నించే గొంతుక ,ఉద్యమాల గడ్డ యూనివర్సిటీలు,విద్యార్థులు చదువుతో పాటు ప్రశ్నించే ఓనమాలు నేర్చుకునేది ఈ యూనివర్సిటీల నుండే అలాంటి యూనివర్సిటీలలో అతి పెద్ద యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు, రాస్తారోకోలు,చేయవద్దు అని వీ సీ సర్క్యులర్ జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, ఈ రోజు ఈ వీసీ నియమితులు కావడానికి కారణం విద్యార్థి ఉద్యమాలే.ప్రజాప్రభుత్వం అని చెప్పే కాంగ్రెసు పార్టీ చేత నియమించబడ్డ ఈ %ఎజ% విద్యార్థుల గొంతులను నొక్కే ప్రయత్నం చేయడం సిగ్గు చేటు.ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రభుత్వం లో ఉన్న ప్రజా ప్రతినిధులే ధర్నా చౌక్ ఎత్తి వేస్తే ధర్నాలు చేసే హక్కు ఆర్టికల్ 19 ప్రకారం అందరికీ ఉంది అని ధర్నాలు రాస్తారోకోలు ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా నిర్వహించారు.ప్రజా ప్రభుత్వంలో అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ గారు రాజ్యాంగం పట్టుకొని స్వేచ్ఛ కరువు అయ్యింది అని చెప్పే వీరు ఇప్పుడు తెలంగాణా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘిస్తూ ఉత్తర్వులు జారీ చెప్పించింది?ఇప్పుడు రాహుల్ గాంధీ రాజ్యాంగం ఎటు పోయిందో సమాధానం చెప్పాలి.ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఉన్న ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న గత %ఎజ% కూడా ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన పడిన సందర్భంలో కూడా ఎలాంటి ఉత్తర్వులు జారీచేయలేదు. కానీ ఇప్పుడు ఉన్న వీసీ విద్యార్థుల పక్షాన కాకుండా కాంగ్రెస్ నాయకుడిల ప్రవర్తించి విడుదల చేసిన సర్క్యులర్ నీ వెంటనే వెనక్కి తీసుకోవాలి అని విద్యార్థులచే,ఫ్యాకల్టీ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ చే సంతకాల సేకరణ చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో సిటీ సెక్రటరీ పృథ్వి తేజ, జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు, స్టేట్ టెక్నికల్ సెల్ కన్వీనర్ సుమన్



శంకర్,రాష్ట్ర కార్య సమితి సభ్యులు సురేష్, రాష్ట్ర కార్యసమితి సభ్యులు మరియు విద్యానగర్ జిల్లా కన్వీనర్ హరి ప్రసాద్, ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు దృహన్, శివశంకర్ ,(రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిప్రసాద్, సిటీ టెక్నికల్ సెల్ కన్వీనర్ రాహుల్, ఆర్ట్స్ కాలేజ్ ప్రెసిడెంట్ చిరంజీవి, మరియు యూనివర్సిటీ నాయకులు నాగవీరేందర్, సాయి వినీత్, శ్రీకర్, అన్వేష్, భాస్కర్, అరవింద్, నితీష్ జశ్వంత్,అక్షయ్,నితీన్ ,వివేక్ విద్యార్థులు పాల్గొన్నారు..

## ఏబీవీపీ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కి రిప్రెసెంటేషన్

**తెలంగాణ వీణ/ఓయూ:**

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఉస్మానియా యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ కి రెప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ అధ్యక్ష,కార్యదర్శులు మాట్లాడుతూ ఇలాంటి తప్పులు తప్పులు ప్రతీసారి జరుగుతున్నాయి. అవి వసతుల నుంచి పరీక్షల వరకు రావడం చాలా సిగ్గుచేటు వసతులు లేకున్నా సౌకర్యాలు లేకున్నా విద్యార్థులు సహించగలరేమో గాని ఇక్కడికి వచ్చిన ముఖ్య ఉద్దేశం అయినటువంటి విద్యను నిర్వీర్యపరిస్తే ఊరుకునేది లేదంటూ మండిపడ్డారు. నిన్న మధ్యాహ్నం జరిగినటువంటి పరీక్షలో సిలబస్ కి ప్రశ్నాపత్రానికి పొంతన లేకుండా ఉందని ఇంత పెద్ద యూనివర్సిటీలో ఇలా జరగడం విడ్డూరం అని అన్నారు. అధికారులు విద్యార్థుల పక్షం వహించి వెంటనే విద్యార్థులకు న్యాయం చేసే దిశగా వారి ప్రణాళికను సాగాలని అలాగే బాధ్యులను గుర్తించి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో సిటీ సెక్రటరీ పృథ్వి తేజ,జాతీయ కార్యవర్గ సభ్యులు జీవన్,రాష్ట్ర కార్యాసమితీ సభ్యులు మరియు జిల్లా కన్వీనర్ హరిప్రసాద్,టెక్నికల్ సెల్ ప్రముఖ సుమన్ శంకర్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హరిప్రసాద్, కోటేశ్,నితీష్ ,దినేష్ మరియు బీ.ఎడ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.





## 15 నెలలు దాటినా హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం : కేటీఆర్

**హైదరాబాద్,మార్చి19(తెలంగాణ వీణ):**

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని మాజీమంత్రి కేటీఆర్ మండిపడ్డారు. సన్నబియ్యం కొంటామని చెప్పి ఇప్పటి వరకు ఆ ఊసే లేదని అన్నారు. ప్రజలకు రేషన్ బియ్యం ఇవ్వడంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ఇచ్చిన హామీల్లో ఏదీ కూడా అమలు జరగడంలేదని.. అన్నింటిలో కటాఫ్‌లే అంటూ ఫైర్ అయ్యారు. సన్న బియ్యం అంటూ ఊదరగొట్టి ఉన్న బియ్యం కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వం అంటూ మాజీ మంత్రి ఎక్స్ వేదికగా మరోసారి మాటల తూటాలు పేల్చారు. కొండనాలికకు మందేస్తే ఉన్న నాలిక ఊడింది అన్నట్టు – సన్నబియ్యం కోసం చూస్తే దొడ్డుబియ్యం కూడా ఇయ్యలే అంటూ ఫైర్ అయ్యారు. రైతుల నుంచి సన్నాలు కొన్నది లేదని.. సన్నాలకు బోనస్ రూ.500 ధర ఇచ్చింది లేదన్నారు. మార్చి నుంచి పేదలకు సన్నబియ్యం అని ప్రకటనలు ఇచ్చి.. పదో తేదీ దాటినా పేదలకు రేషన్ బియ్యం కూడా ఇవ్వని అసమర్థ ప్రభుత్వం అని అన్నారు. గురుకులాల్లో విద్యార్థులకు బుక్కెడు బువ్వ పెట్టని కాంగ్రెస్ సర్కార్.. సామాన్యులకు రేషన్ బియ్యం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తోందని విరుచుకుపడ్డారు. లక్ష 54 వేల మెట్రిక్ టన్నులకు గాను రేషన్ దుకాణాలకు కేవలం 62 వేల మెట్రిక్ టన్నుల బియ్యం సరఫరా చేసి ఇందిరమ్మ ప్రభుత్వ చేతులు దులుపుకుందన్నారు. కొత్త ఏడాది ఉగాదికి సన్నబియ్యం అని సన్నాయి నొక్కులు నొక్కి ఉన్న బియ్యం ఊడబీకింది కాంగ్రెస్ ప్రభుత్వమంటూ మండిపడ్డారు. ప్రజాపాలన అంటే పస్తులేనా అని.. ఇందిరమ్మ రాజ్యం అంటే రేషన్ బియ్యం ఎగ్గొట్టుడేనా అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రశ్నల వర్షం కురిపించారు.

## ఇఫ్తార్ విందు లో పాల్గొన్న మహేష్ కుమార్ గౌడ్

**తెలంగాణా వీణా హైదరాబాద్**

సికింద్రాబాద్ వారాసిగూడలో నిర్వహించిన ఇఫ్తార్ పార్టీలో పాల్గొన్న టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ,ఖైరతాబాద్ డి సి సి అధ్యక్షులు రోహిత్ రెడ్డి ఫిషరీస్ చైర్మన్ మెట్టు సాయి కుమార్



## ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు అప్రజాస్వామికంగా నిరసనలను నిషేధిస్తూ జారీ చేసిన సర్క్యులర్ ను వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ.

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఉస్మానియా యూనివర్సిటీ అధికారులు జారీ చేసిన సర్కులర్ నీ వ్యతిరేకిస్తూ టెక్నాలజీ కళాశాలలో సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టెక్నికల్ సెల్ ప్రాంత ప్రముఖ సుమన్ శంకర్, స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కమల్ సురేష్ మరియు హరి ప్రసాద్ మాట్లాడుతూ విశ్వవిద్యలయాలు విజ్ఞానికే కాదు సామాజిక స్ఫూర్తికి కేంద్ర బిందువు లాంటివి.గ్రామీణ నేపథ్యం నుండి మొదలుకుంటే రాష్ట్ర స్థాయి ,జాతీయ స్థాయి సమస్యలకు ప్రశ్నించే గొంతుక ,ఉద్యమాల గడ్డ యూనివర్సిటీలు,విద్యార్థులు చదువుతో పాటు ప్రశ్నించే ఓనమాలు నేర్చుకునేది ఈ యూనివర్సిటీల నుండే అలాంటి యూనివర్సిటీలలో అతి పెద్ద యూనివర్సిటీ ఉస్మానియా యూనివర్సిటీలో ధర్నాలు, రాస్తారోకోలు,చేయవద్దు అని వీసీ సర్క్యులర్ జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, ఈ రోజు ఈ వీసీ నియమితులు కావడానికి కారణం విద్యార్థి ఉద్యమాలే.ప్రజాప్రభుత్వం అని చెప్పే





కాంగ్రెసు పార్టీ చేత నియమించబడ్డ ఈ వీసీ విద్యార్థుల గొంతులను నొక్కే ప్రయత్నం చేయడం సిగ్గు చేటు.ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఈ ప్రభుత్వం లో ఉన్న ప్రజా ప్రతినిధులే ధర్నా చౌక్ ఎత్తి వేస్తే ధర్నాలు చేసే హక్కు ఆర్టికల్ 19 ప్రకారం అందరికీ ఉంది అని ధర్నాలు రాస్తారోకోలు ఉస్మానియా యూనివర్సిటీ వేదికగా నిర్వహించారు.ప్రజా ప్రభుత్వంలో అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ గారు రాజ్యాంగం పట్టుకొని స్వేచ్ఛ కరువు అయ్యింది అని చెప్పే వీరు ఇప్పుడు తెలంగాణా రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘిస్తూ ఉత్తర్వులు జారీ చెప్పించింది.ఇప్పుడు రాహుల్ గాంధీ రాజ్యాంగం ఎటు పోయిందో సమాధానం చెప్పాలి.ఆనాడు తెలంగాణ ఉద్యమ సమయంలో ఉన్న ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న గత %ఎజ% కూడా ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిన పడిన సందర్భంలో కూడా ఎలాంటి ఉత్తర్వులు జారీచేయలేదు. కానీ ఇప్పుడు ఉన్న వీసీ విద్యార్థుల పక్షాన కాకుండా కాంగ్రెస్ నాయకుడిల ప్రవర్తించి విడుదల చేసిన సర్క్యులర్ నీ వెంటనే వెనక్కి తీసుకోవాలి అని విద్యార్థులచే,ఫ్యాకల్టీ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ చే సంతకాల సేకరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో రాహుల్,దినేష్,నితిన్,వివేక్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాచకొండ పోలీసుల భారీ ఆపరేషన్

### చిన్ని పిల్లల విక్రయ ముఠా అరెస్ట్

**హైదరాబాద్,మార్చి19(తెలంగాణ వీణ):**

చిన్నపిల్లల విక్రయాలకు సంబంధించి భారీ అంతరాష్ట్ర ముఠాను రాచకొండ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 మంది నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తెలిపారు. అంతేకాకుండా, దత్తత తీసుకున్న 18 మంది పిల్లలను కూడా అదుపులోకి తీసుకున్నారు. ఈ ముఠా పిల్లల అక్రమ విక్రయాల్లో కీలకంగా వ్యవహరించినట్లు పోలీసులు గుర్తించారు. పోలీసుల అనుసంధానంలో ముఠాలో ప్రధానంగా అమూల్య అనే మహిళ కీలకంగా వ్యవహరించినట్లు- నిర్ధారణ అయ్యింది. ఈ ముఠా 10 మంది చిన్నారులను అక్రమంగా విక్రయించింది. ఇంకా, అమూల్యతో పాటు- దీప్తి అనే మహిళ కలిసి మరో 8 మందిని అమ్మినట్లు- పోలీసులు గుర్తించారు. మగ శిశువులను ...4లక్షలు,- ...6లక్షల మధ్య అమ్మకాలు జరిపారు.ఇప్పటివరకు 25 మంది శిశువుల అమ్మకాలు జరిగాయి. ఇందులో 16 మందిని ఇప్పటికే రెస్క్యూ చేయగా, ఇంకా 9 మంది చిన్నారులను కాపాడాల్సి ఉంది. ముఠాలో కీలక నిందితురాలిగా అమూల్య పేరు నిలిచింది. ఆమె అసలు ఆశా వర్కర్‌గా పనిచేస్తూ, ప్రస్తుతం ఆజంపురా యూపిహెచ్సీలో విధులు నిర్వహిస్తోంది. ఈ చిన్నారుల దత్తత లీగల్ ప్రాసెస్ ద్వారా జరగలేదు. చట్ట విరుద్ధంగా అక్రమ లావాదేవీల ద్వారా పిల్లలను విక్రయించారని పోలీసులు తెలిపారు. జువెనైల్ జస్టిస్ యాక్ట్ ప్రకారం, దత్తత పక్రియ ఆన్‌లైన్లో నమోదు చేసి, ప్రభుత్వ అనుమతితో మాత్రమే జరగాలి. కానీ, ఈ ముఠా ఆ విధంగా కాకుండా అక్రమ మార్గాల్లో చిన్నారుల విక్రయాలను కొనసాగించింది. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌ల నుంచి చిన్నారులను సేకరించారు. తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో విక్రయించారు. ఈ కేసుపై పోలీసులు ఇంకా దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారుల అక్రమ విక్రయాలకు పాల్పడుతున్న నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మరోమారు భారీగా పెరిగిన బంగారం ధరలు

### 92వేల మార్క్‌కు చేకున్న తులం బంగారం

**న్యూఢిల్లీ,మార్చి19(తెలంగాణ వీణ):**

దేశీయంగా బంగారం ధరలు అడ్డూ అదుపు లేకుండా పెరుగుతూనే ఉన్నాయి. అంతర్జాతీయంగా నెలకొన్న భారీ డిమాండ్ కారణంగా ఇటీవల రూ.90 వేల మార్కు దాటేసిన పసిడి.. తాజాగా దేశ రాజధాని దిల్లీలో రూ.92 వేల మార్కుకు చేరువైంది. 10 గ్రాముల స్వచ్ఛమైన ధర బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరినట్లు- ఆలిండియా సరాఫా అసోసియేషన్ తెలిపింది. వివాహాల సీజన్ కావడం దేశీయంగా బంగారానికి డిమాండ్ పెరిగినట్లు- పేర్కొంది. హైదరాబాద్‌లో 10 గ్రాముల ధర రూ.91,150 పలుకుతోందని బులియన్ వర్గాలు పేర్కొన్నాయి. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చిత పరిస్థితులకు తోడు, అమెరికా ఆర్థిక వ్యవస్థలో వృద్ధి నెమ్మదించడం కూడా పసిడివైపు పెట్టుబడులు మళ్లేందుకు దోహదం చేస్తున్నాయి. దీంతో అంతర్జాతీయంగా బంగారానికి డిమాండ్ పెరిగింది. దిల్లీలో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర మంగళవారం రూ.91,250గా ఉండగా.. బుధవారం రూ.700 పెరిగి రూ.91,950కి చేరింది. 99.5 శాతం స్వచ్ఛమైన బంగారం కూడా 10 గ్రాములు రూ.91,500 పలుకుతోంది. అటు- అంతర్జాతీయ మార్కెట్‌లోనూ స్పాట్ గోల్డ్ ఔన్సు 3039 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇంట్రాడేలో 3045 డాలర్లకు చేరింది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, ట్రంప్ అధికారంలోకి వచ్చాక నెలకొన్న వాణిజ్య భయాలు సురక్షిత పెట్టు-బడి సాధనంగా భావించి బంగారం పెట్టు-బడులపై మొగ్గు చూపుతున్నారని అబన్స్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమి-టె-డ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ చింతన్ మెహతా తెలిపారు.

## ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం శుభవార్త

### విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలుకు నిధులు

**న్యూఢిల్లీ,మార్చి19(తెలంగాణ వీణ):**

ఆంధ్రప్రదేశ్‌కు శుభవార్త చెప్పింది కేంద్ర ప్రభుత్వం.. విశాఖపట్నం, విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుల సీఎంపీ కోసం నిధులు మంజూరు చేసింది కేంద్రం.. రెండు మెట్రో ప్రాజెక్టులకు ఇచ్చిన మొబిలిటీ- ప్లాన్ గడువు ఐదేళ్లు దాటిపోవడంతో.. తిరిగి మరోసారి ఎ÷-లాన్ రూపొందించాలని కోరింది సెంట్రల్ అర్బన్ ట్రాన్స్పోర్ట్ విభాగం.. అయితే, కేంద్రం సూచనలతో సీఎంపీ కోసం కన్సల్టెన్సీ సంస్థను -టె-ండర్ల ద్వారా ఎంపిక చేసింది ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్.. రెండు నగరాల్లో సమగ్ర మొబిలిటీ- ఎ÷-లాన్ రూపకల్పన కోసం సిస్ట్ర ఎంవీఏ సంస్థ ఎంపిక చేశారు.. విశాఖలో 84.47 లక్షలు, విజయవాడలో 81.68 లక్షలతో ఎ÷-లాన్ రూపొందించనుంది సంస్థ.. ఆయా పనుల కోసం ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్‌కు నిధులు మంజూరు చేసింది సెంట్రల్ అర్బన్ ట్రాన్స్‌పోర్ట్ విభాగం..
కాగా, విశాఖ, విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఏపీ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం విదితమే.. విశాఖలో మొత్తంగా మూడు కారిడార్లలో ఈ మెట్రో రైల్ ప్రాజెక్టుకు ఆమోదం లభించింది.. వైజాగ్ స్టీల్ ఎ÷-లాంట్ నుంచి కొమ్మాదికి 34.4 కిలోమీటర్లు.. గురుద్వారా నుంచి ఓల్డ్ పోస్ట్ ఆఫీసుకు 5.08 కిలో మీటర్లు.. తాడిచెట్ల పాలెం నుంచి చినవాల్తేర్ 6.75 కిలోమీటర్లు.. ఈ మూడు లైన్లు ఫేజ్ 1గాను కొమ్మాది నుంచి భోగాపురం వరకు 30.67 కిలోమీటర్లు రెండవ ఫేజ్ లోనూ పూర్తి చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది..

## హైదరాబాద్‌లో మెక్‌డొనాల్డ్ గ్లోబల్ ఆఫీస్

2వేల మంది ఉద్యోగులతో
ప్రారంభించేందుకు నిర్ణయం
తెలంగాణ ప్రభుత్వంతో
కీలక ఒప్పందం
సిఎం రేవంత్ సమక్షంలో
కుదిరిన ఎంవోయూ

**హైదరాబాద్,మార్చి19(తెలంగాణ వీణ):**



అమెరికాకు చెందిన మల్టీ నేషనల్ సంస్థ మెక్ డోనాల్డ్‌తో తెలంగాణ ప్రభుత్వం తో కీలక ఒప్పందం చేసుకుంది. సంస్థ విస్తరణలో భాగంగా మెక్ డోనాల్డ్ ఇండియా గ్లోబల్ ఆఫీస్ ను హైదరాబాద్ లో నెలకొల్పనున్నట్లు ప్రకటించింది. త్వరలో 2,000 మంది ఉద్యోగులతో మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఇండియా ఆఫీసును నగరంలో ప్రారం భించనుంది. బుధవారం ఉదయం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెక్ డోనాల్డ్ ఛైర్మన్, సీఈవో క్రిస్ కెంప్జెన్స్కీతో పాటు సంస్థ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తమ గ్లోబల్ ఆఫీస్ ఏర్పాటు-కు సంబంధించి మెక్ డోనాల్డ్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో పెట్టు-బడుల ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా మెక్ డోనాల్డ్ గ్లోబల్ ఆఫీస్ హైదరాబాద్లో ఏర్పాటు చేసేందుకు ముందుకు రావటంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ గ్లోబల్ సెంటర్ తమ రాష్ట్రంలోనే స్థాపించాలని పలు రాష్ట్రాలు పోటీ పడుతున్న సందర్భంలో మెక్ డోనాల్డ్ సంస్థ తెలంగాణను తమ పెట్టు-బడులకు గమ్యస్థానంగా ఎంచుకోవడం గర్వంగా ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. గత 15 నెలల్లో రాష్ట్ర ప్రభుత్వం నైపుణ్య అభివృద్ధికి చేపట్టిన కార్యక్రమాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి వివరించారు. సంస్థకు అవసరమైన శిక్షణ నైపుణ్యమైన ఉద్యోగులను
నియ మించు కునేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ- సేవలు వినియోగించుకోవాలని సూచించారు. యూనివర్సిటీ-ని స్కిల్ జోన్ గా ఉపయోగించుకుని, ఇక్కడ శిక్షణ పొందిన వారికి గ్లోబల్ ఆఫీస్ లోనే కాకుండా, దేశ విదేశాల్లో తమ ఆఫీసులు, అవుట్ లెట్లలో ఉద్యోగాలు కల్పించాలన్నారు. మెక్ డోనాల్డ్‌కు అవసరమైన మొత్తం వ్యవసాయ ఉత్పత్తులను స్థానిక రైతులు సమకూర్చేలా అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. దీంతో రైతుల ఆదాయం పెరుగు తుందని, రాష్ట్ర వ్యవసాయ ఆర్థిక వ్యవస్థకు తోడ్పడుతుందని అభిప్రాయ పడ్డారు. బెంగళూరు లాంటి ఇతర సిటీలతో పోలిస్తే హైదరాబాద్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో పాటు- మెరుగైన మౌలిక సదుపాయాలు, నాణ్యమైన జీవన ప్రమాణాలున్నాయని మెక్ డోనాల్డ్ సీఈవో క్రిస్ కెంప్జెన్స్కీ అన్నారు. అందుకే హైదరాబాద్ ను తమ గ్లోబల్ ఇండియా ఆఫీస్ సెంటర్ గా ఎంచుకున్నట్లు- చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా మెక్ డోనాల్డ్ నిర్వహిస్తున్న కమ్యూనిటీ- అభివృద్ధి కార్యక్రమాలను ఆయన వివరించారు. తదుపరి సంప్రదింపులు, ప్రభుత్వం సహకారంతో రాష్ట్రం లోనూ ఇటు-వంటి కార్య క్రమాలను చేపడుతామన్నారు. ప్రస్తుతం తెలంగాణలో 38 మెక్ డోనాల్డ్ ఔట్‌లెట్లు- ఉన్నాయి. ప్రతి ఏడాది మరో 3 లేదా 4 కొత్త ఔట్‌లెట్లను విస్తరించే ప్రణాళికలు ఉన్నాయి. కొత్తగా గ్లోబల్ ఇండియా ఆఫీసు ఏర్పాటు-తో రాష్ట్రంలోని యువతకు ప్రత్యక్షంగా పరోక్షంగా మరిన్ని ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, మెక్ డోనాల్డ్ సీఈవోతో పాటు- గ్లోబల్ బిజినెస్ సర్వీసెస్ అధ్యక్షుడు స్కై ఆండర్సన్, చీఫ్ గ్లోబల్ ఇంపాక్ట్ ఆఫీసర్ జాన్ బ్యానర్, గ్లోబల్ ఇండయా హెడ్ దేశాంత కైలా పాల్గొన్నారు.

GS9 TV తెలుగు
తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేలుద్దాం..
తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అతి కొద్ది కాలంలోనే ప్రజలకు ప్రజాప్రతినిధులకూ వారధి గా ప్రదర్శింపబడుతున్న
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్నీ జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024


## హైకోర్టులో సిఎం రేవంత్, కెటిఆర్‌లకు ఊరట

### ఇరు నేతలపై నమోదైన కేసుల కొట్టివేత

**హైదరాబాద్,మార్చి19(తెలంగాణ వీణ):**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. నార్సింగి పోలీస్ స్టేషన్‌లో 2020 మార్చిలో నమోదైన కేసును హైకోర్టు కొట్టివేసింది. జన్వాడ ప్రాంతంలో డ్రోన్ ఎగురవేశారంటూ రేవంత్ రెడ్డి సహా మరికొందరిపై నార్సింగి పోలీసులు కేసు నమోదు చేశారు. అదే సమయంలో, పోలీసులు రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అయితే, ఈ కేసును ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని రేవంత్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. రేవంత్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టులో వాదిస్తూ, జన్వాడ ఏరియా నిషిద్ధ ప్రాంతం కాదని స్పష్టం చేశారు. పోలీసులు అనవసరంగా ఈ కేసును నమోదు చేశారని తెలిపారు. పైగా, ఈ కేసులో రేవంత్ రెడ్డిపై తప్పుడు సెక్షన్లు ప్రయోగించారని వాదించారు. ప్రభుత్వ అభిప్రాయాన్ని వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కూడా, డ్రోన్ ఎగురవేసిన ప్రాంతం నిషిద్ధ జాబితాలో లేదని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తరఫు వాదనలను పరిశీలించిన హైకోర్టు, 2020 మార్చిలో నార్సింగి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో రేవంత్ రెడ్డికి అనుకూలమైన తీర్పు లభించిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొన్నారు. కేసు కొట్టివేతతో, 2020లో నమోదైన వివాదం ముగిసినట్టయింది. ఇకపోతే మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పై నమోదైన కేసును కూడా హైకోర్టు కొట్టివేసింది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసుపై విచారణ జరిపిన హైకోర్టు, ఇరువురి వాదనలు పరిశీలించి ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ కీలక తీర్పు ఇచ్చింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని కించపరిచేలా వ్యాఖ్యలు చేశారంటూ కేటీఆర్‌పై కేసు నమోదు జరిగింది. ఈ వ్యవహారంపై సైఫాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అయితే, ఈ కేసులో సరైన ఆధారాలు లేవని, రాజకీయ కోణంలో దీనిని చూచితే సబబుగా ఉండదని కేటీ-ఆర్ తరఫు న్యాయవాదులు కోర్టులో వాదించారు. హైకోర్టు విచారణ సందర్భంగా, ఇరువురి వాదనలను పరిగణనలోకి తీసుకుంది. కేసు నమోదైన తరహా, అందులో పేర్కొన్న సెక్షన్లను సమీక్షించిన తర్వాత, ఈ కేసును కొనసాగించాల్సిన అవసరం లేదని హైకోర్టు తేల్చింది. దీంతో, సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పుతో కేటీఆర్‌కు ఊరట లభించింది.

# చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు మంజూరు!



ముంబై టీమిండియా క్రికెటర్ యుజువేంద్ర చాహల్, ధనశ్రీ వర్మలు విడాకులు తీసుకోవడం కన్ఫామ్ అయింది. గత కొన్ని నెలలుగా వీరి విడాకులపై సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో చాహల్, ధనశ్రీ వర్మ విడాకులు తీసుకుంటున్నారని తేలిపోయింది. ముంబై ఫ్యామిలీ కోర్టును వీరి విడాకుల అంశంపై తేల్చాలని బాంబే హైకోర్టు సూచించింది. క్రికెటర్ చాహల్, ధనశ్రీ వర్మ రెండున్నరేళ్ల నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద పరస్పర అంగీకారంతో విడాకులు మంజూరు చేయాలని వీరు ముంబై ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఫిబ్రవరి 5, 2025న చాహల్, ధనశ్రీ వర్మ విడాకుల కోసం కోర్టు మెట్లు ఎక్కారు. అయితే తమకు ఆరు నెలల గడువు వద్దని, ఇద్దరం పరస్పర అంగీకారంతోనే విడిపోవాలని నిర్ణయం తీసుకున్నట్లు ఫ్యామిలీ కోర్టుకు తెలిపారు. డిసెంబర్ 2020లో కరోనా సమయంలో చాహల్, ధనశ్రీ వర్మ వివాహం చేసుకున్నారు. భేదాభిప్రాయాలు రావడం, తమ దారులు ఒకటి కాదని భావించిన ఈ జంట దాదాపు రెండున్నరేళ్లు నుంచి వేర్వేరుగా ఉంటున్నారు. తమ దారులు వేరని, విడాకులు కావాలని ముంబై ఫ్యామిలీ కోర్టును ఫిబ్రవరిలో ఆశ్రయించారు. విడాకుల సందర్భంగా భార్య ధనశ్రీ వర్మకు చాహల్ రూ. 4.75 కోట్లు భరణంగా ఇవ్వాలని కోర్టు నిర్ణయించగా క్రికెటర్ అంగీకరించాడు. ఇందులో ఇప్పటికే రూ.2.37 కోట్లు చెల్లించగా.. మిగిలిన మొత్తాన్ని చెల్లించాల్సి ఉంది. పరస్పర అంగీకారంతో విడిపోతున్నారని ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేయనుంది. హిందూ వివాహ చట్టంలోని సెక్షన్ 13%దీ% కింద విడాకుల కోసం నిర్దేశించిన 6 నెలల గడువును రద్దు చేయాలని కోరుతూ యుజ్వేంద్ర చాహల్, అతని భార్య ధనశ్రీ వర్మ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించేందుకు బాంబే హైకోర్టు బుధవారం అనుమతించింది. చాహల్ ఐపీఎల్ పాల్గొంటారనే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రేపటిలోగా విడాకుల పిటిషన్ పై నిర్ణయం తీసుకోవాలని ఏకసభ్య ధర్మాసనం జడ్జి జస్టిస్ మాధవ్ జాందార్ ఫ్యామిలీ కోర్టుకు సూచించారు. ఇక సోషల్ మీడియాలో భార్యాభర్తలిద్దరూ చాహల్, ధనశ్రీ వర్మ ఒకరినొకరు అన్ ఫాలో చేసుకున్నారు. ధనశ్రీతో దిగిన ఫోటోలను చాహల్ ఇటీవల డిలీట్ చేయగా, ధనశ్రీ వర్మ మాత్రం కొన్ని ఫొటోలను తన సోషల్ ఖాతాల్లో ఉంచింది. వీరు విడాకుల కోసం అప్లై చేసుకున్నారని, త్వరలోనే ప్రకటన చేస్తారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో వీరు విడాకులు తీసుకునేందుకు కోర్టును ఆశ్రయించడంతో విషయం కన్ఫామ్ అయింది. ఇక ఐపీఎల్‌లో చాహల్ పంజాబ్ కింగ్స్ తరపున బరిలోకి దిగనున్నాడు. రూ.18 కోట్లతో పంజాబ్ మేనేజ మెంట్ గత ఏడాది చివర్లో జరిగిన మేగా వేలంలో చాహల్ ను కొనుగోలు చేసింది. మార్చి 22 నుంచి ఐపీఎల్ తాజా ఎడిషన్ ప్రారంభమవుతుంది.

# మందకొడిగా సాగుతున్న టికెట్ల విక్రయాలు

## విశాఖలో ఢిల్లీ-లక్నో మ్యాచ్ అమ్ముడుపోని టికెట్లు

ఐపీఎల్ మ్యాచ్‌లపై క్రికెట్ అభిమానులకు ఆసక్తి తగ్గింది. ఆన్‌లైన్‌లో టికెట్ల విక్రయాలు ఊపందుకోవడం లేదు. సాధారణంగా క్రికెట్ మ్యాచ్ అంటే టికెట్లు హాట్ కేకుల్లో అమ్ముడవుతుంటాయి. ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. మరో ఆరు రోజుల్లో మ్యాచ్ జరగాల్సి ఉన్నా టికెట్ల విక్రయాలు మందకొడిగా సాగుతున్నాయి. ఐపీఎల్ 2025 సీజన్ 18 మార్చ్ 22 నుంచి ప్రారంభం కానుంది. మొదటి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ వేదికగా కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య జరగనుంది. దేశవ్యాప్తంగా మొత్తం 13 నగరాల్లో ఐపీఎల్ మ్యాచ్‌లు జరగనుండగా అందులో విశాఖపట్నం ఒకటి. విశాఖపట్నంను రెండవ హెూం టౌన్‌గా ఎంచుకోవడంతో ఢిల్లీ కేపిటల్స్ జట్టు తన తొలి మ్యాచ్ విశాఖపట్నంలో లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో ఆడనుంది. విశాఖపట్నంలో ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ మార్చ్ 24వ తేదీన ఉంది. విశాఖలోని ఏసీఏ-వీడీఏసీ ఇంటర్నేషనల్ క్రికెట్ మైదానంలో ఈ మ్యాచ్ జరగనుంది. తిరిగి మార్చ్ 30వ తేదీన ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ సన్‌రైజర్స్ హైదరాబాద్ మ్యాచ్ ఉంది. వాస్తవానికి ఢిల్లీ కేపిటల్స్ జట్టు విశాఖపట్నంను హెూం స్టేడియంగా ఎంచుకోవడానికి కారణం ఉంది. ఆ జట్టు యాజమాన్యంలో ఒకరు విశాఖపట్నంకు చెందిన వ్యక్తి. అందుకే ఈ జట్టు హెూం స్టేడియంలుగా ఢిల్లీ, విశాఖపట్నం నగరాల్ని ఎంచుకుంది. మార్చ్ 24న జరిగే ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయిట్స్ మ్యాచ్ టికెట్ విక్రయాలను మొన్న శుక్రవారం సాయంత్రం 4 గంటలకు విడుదల చేశారు. కానీ ఎందుకో తెలియదు కానీ జనాదరణ లేదు. ఆన్‌లైన్‌లో ఆశించిన స్థాయిలో టికెట్లు విక్రయం కాలేదు. టికెట్లు విడుదల చేసి 4 రోజులు అవుతున్నా అభిమానులు ఆసక్తి చూపించడం లేదు. మ్యాచ్ గురించి, టికెట్ల ఆన్‌లైన్ విక్రయాలు గురించి ఏసీఏ తగిన ప్రచారం చేయకపోవడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. విశాఖలో జరిగే మ్యాచ్‌లకు సరైన ప్రచారం లేకపోవడం, నిర్వహణ లోపం ప్రధాన కారణాలుగా తెలుస్తున్నాయి. మార్చ్ 24 తేదీ మధ్యాహ్నం 3.30 గంటలకు ఢిల్లీ కేపిటల్స్ వర్సెస్ లక్నో సూపర్ జెయింట్స్ మ్యాచ్ జరగనుంది. గతంలో ఢిల్లీ కేపిటల్స్ ఇక్కడ ఆడిన రెండు మ్యాచ్‌లు, సీఎస్కే వర్సెస్ కేకేఆర్ మ్యాచ్‌లకు ఆదరణ గట్టిగా లభించింది. మొత్తానికి విశాఖపట్నం మ్యాచ్ నిర్వహణ అట్టర్ ఫ్లాప్ అని తెలుస్తోంది. అమ్ముడుపోని టికెట్లతో బీసీసీఐ తల పట్టుకుందట.





# చరిత్ర సృష్టించనున్న హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్!

ఐపీఎల్ 2025 సీజన్ ముంగిట ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా, పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌లను అరుదైన రికార్డ్ ఊరిస్తోంది. 18 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలోనే ఇప్పటి వరకు ఏ ఆటగాడు సాధించిన ఈ రికార్డ్ ఈ ఇద్దరిలో ఒకరి సొంతమవ్వనుంది. కెప్టెన్లుగా ఈ ఇద్దరిలో ఎవరు టైటిల్ గెలిస్తే వారికి ఈ అరుదైన రికార్డ్ దక్కుతుంది. ఐపీఎల్ 2022 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్‌గా హార్దిక్ పాండ్యా టైటిల్ అందుకున్న విషయం తెలిసిందే. ఐపీఎల్ 2023 సీజన్‌లోనూ గుజరాత్‌ను ఫైనల్ చేర్చిన హార్దిక్ పాండ్యా.. ఫైనల్లో చెన్నై సూపర్ కింగ్స్‌ను ఓడించలేక తృటిలో టైటిల్ కోల్పోయాడు. ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు ట్రేడింగ్ విండో ద్వారా ముంబై ఇండియన్స్‌లోకి వచ్చిన అతను.. రోహిత్ శర్మ వారసుడిగా ముంబై ఇండియన్స్ సారథ్య బాధ్యతలు అందుకున్నాడు. కానీ ఆశించిన ఫలితాన్ని అందించలేకపోయాడు. అతని సారథ్యంలో ముంబై ఇండియన్స్ దారుణంగా విఫలమై.. పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. మరోవైపు ఢిల్లీ క్యాపిటల్స్‌తో తన ఐపీఎల్ ప్రయాణం కొనసాగించిన శ్రేయస్ అయ్యర్.. ఆ జట్టును ఫైనల్ చేర్చినా విజేతగా నిలబెట్టలేకపోయాడు. ఐపీఎల్ 2022 సీజన్ మెగా వేలంలో కేకేఆర్‌కు వెళ్లిన అతను ఆ జట్టు సారథిగా ఐపీఎల్ 2024 సీజన్ టైటిల్‌ను అందుకున్నాడు. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌కు ముందు మెగా వేలంలోకి వచ్చిన అయ్యర్‌ను పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. అతనికే జట్టు సారథ్య బాధ్యతలు అప్పగించింది. గత 18 సీజన్లలో పంజాబ్ కింగ్స్ 17వ కెప్టెన్‌గా అయ్యర్ గుర్తింపు పొందాడు. హార్దిక్ పాండ్యా, శ్రేయస్ అయ్యర్‌లో ఎవరు టైటిల్ గెలిచినా.. ఐపీఎల్ చరిత్రలోనే రెండు ఫ్రాంచైజీల తరపున టైటిల్ అందుకున్న తొలి కెప్టెన్‌గా నిలవనున్నారు. 17 ఏళ్ల ఐపీఎల్ చరిత్రలో ఇప్పటి వరకు 9 మంది కెప్టెన్లు ఐపీఎల్ టైటిల్‌ను ముద్దాడారు. ఇందులో ఆరుగురు భారత ఆటగాళ్లు ఉండగా.. మరో మరో ముగ్గురు ఆస్ట్రేలియా ప్లేయర్లు ఉన్నారు. కానీ ఎవరూ కూడా రెండు జట్ల తరపున టైటిల్ ముద్దాడలేదు. ఇందులో కేకేఆర్ మాత్రమే ఇద్దరు కెప్టెన్లతో టైటిల్ గెలిచింది. గౌతమ్ గంభీర్, శ్రేయస్ అయ్యర్ సారథ్యంలో ఆ జట్టు టైటిల్ అందుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిస్తే ముంబై ఇండియన్స్, సీఎస్‌కే, సన్‌రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ రాయల్స్ ఈ జాబితాలో చేరనున్నాయి. ప్రస్తుతం రెండు జట్ల తరపున ఫైనల్ ఆడిన తొలి కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ నిలిచాడు. అతను ఢిల్లీ క్యాపిటల్స్ తరపున 2020 సీజన్‌లో ఫైనల్ ఆడటంతో పాటు 2024లో కేకేఆర్‌కు టైటిల్ అందించాడు. ఇక టైటిల్ అందించిన కెప్టెన్‌ను వదిలేసిన ఫ్రాంచైజీగా కేకేఆర్.. జట్టు నుంచి తప్పుకున్న ఆటగాడిగా అయ్యర్ గుర్తింపు పొందారు.

# పంత్ నాయకత్వంలో లఖ్‌నవూ టైటిల్ గెలుస్తుంది

## బ్యాటర్ కమ్ వికెట్ కీపర్ నికోలస్ పూరన్



లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. గత మూడు సీజన్లలో రెండు సార్లు ప్లేఆఫ్స్ చేరిన ఆ జట్టు, 2024 సీజన్ లో మాత్రం లీగ్ స్టేజ్ లోనే ఇంటి ముఖం పట్టింది. అయితే ఈ సారి కొత్త కెప్టెన్ పంత్ నాయకత్వంలో బరిలోకి దిగుతోన్న ఆ జట్టు ఎలాగైనా టైటిల్ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశాడు ఆ జట్టు కీలక బ్యాటర్ కమ్ వికెట్ కీపర్ నికోలస్ పూరన్. ట్రోఫీని గెలుచుకునేందుకు తమ జట్టు ఎలా సన్నద్ధమవుతుందో, ఎలాంటి వ్యూహాలు రచిస్తున్నదో తెలిపాడు.టైటిల్ అనేది ఈజీగా సాధించే విషయం కాదని చెప్పకనే చెప్పాడు నికోలస్ పూరన్. "ముందుగా జట్టు ఎలా సన్నద్ధమవుతోంది, గెలవడం కోసం మనం ఏం చేయాలనేది అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అన్నింటికీ పరిగణలోకి తీసుకుని ఇప్పటికే మేము ఈ సీజన్ లో జట్టుకు అవసరమైన మార్పులు చేశాం. ఈ సీజన్ తో ప్రత్యేకంగా నిలుస్తుందని ఆశిస్తున్నాను." అని చెప్పుకొచ్చాడు."రిషభ్ పంత్ ఓ ప్రత్యేకమైన వ్యక్తి. క్రికెటర్ గా కూడా అతడు స్పెషల్ పర్సన్. ఈ సీజన్ లో అతడు జట్టును ఎలా ముందుకు తీసుకెళ్తాడోనని ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. 100కి 100 శాతం అతడికి సపోర్ట్ గా నిలుస్తాం. ఆన్ ఫీల్డ్, ఆఫ్ ఫీల్డ్ లో అతడిని అండగా ఉంటాం. ఈ సీజన్ ఎంతో ఎక్సైటింగ్ గా ఉంటుందని మేం భావిస్తున్నాం." "నేను ఓపెన్ బుక్ లాంటోడిని. నాకు క్రికెట్ పై మంచి పట్టు ఉందని పంత్ కు తెలుసు. ఏ సమయంలోనైనా, ఎలాంటి పరిస్థితులోనైనా నేను అతడి దగ్గరికి వెళ్లి మాట్లాడగలను. పంత్ కూడా అంతే. మా ఇద్దరి మధ్య మంచి బంధం ఉంది. మా ఇద్దిరి మధ్య ఎలాంటి ఇబ్బందులు, మనస్పర్థలు కానీ లేవు. నా సపోర్ట్ అతడికి 100 శాతం ఉంటుంది. నేను జట్టుకు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటాను. జట్టుకు ఏ సాయం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నాను." "కచ్చితంగా. మా జట్టుకు ఇది పెద్ద దెబ్బ. మేం ఈ ముగ్గురితో ప్రణాళికలు రచించాం. కానీ దురదృష్టవశాత్తు ఈ కీలక బౌలర్లంతా ఇప్పుడు గాయపడ్డారు. ఈ సీజన్ లో ఏ దశలోనైనా వారు తిరిగి కోలుకుని వచ్చి జట్టుకు తమ సేవలను అందిస్తారని భావిస్తున్నాం.ఇక కోచింగ్ స్టాఫ్ లో జహీర్ ఖాన్ మాతో ఉన్నాడు. అతడు లెజెండ్. ఎంతో మందికి రోల్ మోడల్. అతడి నుంచి బౌలర్లు చాలా నేర్చుకున్నారు. ఈ టోర్నీ రెండు నెలల పాటు సాగుతుంది. అతడు యంగ్ బౌలర్సతో కలిసి పనిచేయడం చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది."

# పలు స్పాన్సర్ షిప్ లపై బోర్డు చర్చ

## సిగరెట్, క్రిప్టో కరెన్సీల యాడ్స్ నిషేధం?!


ఐపీఎల్ ప్రారంభం మరో ఐదు రోజుల్లోకి వచ్చిన నేపథ్యంలో ఈనెల 20న బీసీసీఐ అపెక్స్ కమిటీ సమావేశం కానుంది. కోల్ కతాలో ఈ సమావేశం జరుగనున్నట్లు తెలుస్తోంది. ఐపీఎల్ నేపథ్యంలో టోర్నీకి సంబంధించిన చర్చలు జరుపుతారని సమాచారం. ముఖ్యంగా లీగ్ సందర్భంగా సిగరెట్, క్రిప్టో కరెన్సీకి సంబంధించిన స్పాన్సర్ షిప్ పై చర్చించనట్లు తెలుస్తోంది. ఈనెల 22 నుంచి అధికారికంగా ఐపీఎల్ ప్రారంభమవుతుంది. డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్, రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య ఈడెన్ గార్డెన్స్ వేదికగా జరిగే మ్యాచ్ తో మెగాటోర్నీ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలో అపెక్స్ కౌన్సిల్ సమావేశం కావడం ఆసక్తికరంగా మారింది. ఇక ప్రభుత్వ ఆదేశాల ప్రకారం లీగ్ లో వచ్చే కొన్ని యాడ్లపై కూడా నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది. సిగరెట్ కన్సమ్షన్, మద్యపానం తదితర సరోగేట్ యాడ్లను ప్రసారం చేయకుండా చూడాలని బోర్డును కేంద్ర ఆరోగ్య శాఖ ఆదేశించిన నేపథ్యంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఇక ఈ ఏడాది అక్టోబర్ లో మహిళా వన్డే ప్రపంచకప్ కు భారత్ ఆతిథ్యమిస్తోంది. అయితే ఈ టోర్నీకి సంబంధించిన వేదికలు, షెడ్యూలింగ్ ను ఏర్పాటు చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీనీ కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈకమిటీ ద్వారా మెగా టోర్నీకి సంబంధించిన విధి విధానాల రూపకల్పన, కార్యాచరణను పూర్తి చేస్తారు. అలాగే ఈ ఏడాది వెస్టిండీస్, సౌతాఫ్రికాలతో టీమిండియా సొంత గడ్డపై ఆడనుంది. ఆ సిరీస్ లకు సంబంధించి వేదికల నిర్ణయం కూడా చర్చకు రానుంది. అలాగే షెడ్యూలింగ్ పై కూడా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముంది. బీసీసీఐ విధించిన పది పాయింట్ల ఫార్మూలాలోని కుటుంబ సభ్యులపై ఆంక్షలను స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. విదేశీ పర్యటనలకు తమతోపాటు కుటుంబ సభ్యులను తీసుకెళ్తే బాగుంటుందని వ్యాఖ్యానించాడు. దీనికి లెజెండ్ కెప్టెన్ కపిల్ దేవ్ మద్దతునిచ్చాడు. ఆటగాళ్లకు అటు జట్టుతోపాటు, ఇటు ఫ్యామిలీ కూడా ముఖ్యమేనని తెలిపాడు. రెండు అంశాల మధ్య సమన్యాయం చేయాల్సిన అవసరం ఉందని తెలిపాడు. తమ రోజుల్లో అటు ఆటతోపాటు ఇటు కుటుంబానికి సమ ప్రాధాన్యం ఇచ్చేవారమని తెలిపాడు. ఇటీవల ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ ఘోరంగా ఓడిపోవడంతో ఆటగాళ్లపై కొన్ని ఆంక్షలను బోర్డు విధించింది.

# 13 స్టేడియాల్లో ఐపీఎల్ ఓపెనింగ్ సెలబ్రేషన్స్

## కొత్తగా ప్లాన్ చేస్తున్న బీసీసీఐ

2025 ఐపీఎల్?కు మరో మూడు రోజుల్లో ప్రారంభం కానుంది. మార్చి 22న కోల్?కతా- బెంగళూరు మ్యాచ్?తో ఈ మెగా లీగ్?కు తెర లేవనుంది. దీంతో బీసీసీఐ ఇప్పటికే ఈ టోర్నీ ఏర్పాట్లను చకచకా చేసేస్తోంది. ఈ క్రమంలోనే ఈసారి కూడా ఓపెనింగ్ సెర్మనీని బీసీసీఐ గ్రాండ్?గా ప్లాన్ చేస్తోంది. మ్యూజిక్ కాన్సర్ట్, డ్యాన్స్ ఈవెంట్? ఉండనున్నాయి. ఈ ఈవెంట్?లో బాలీవుడ్?కు చెందిన ప్రముఖ తారలు హాజరై సందడి చేయనున్నారు.ఈసారి టోర్నీకి మొత్తం 13 స్టేడియాలు ఆతిథ్యం ఇవ్వనున్నాయి. అయితే ప్రతీ ఏడాది టోర్నీలో తొలి మ్యాచ్?కు మాత్రమే ఓపెనింగ్? సెర్మనీ ఉంటుంది. కానీ, ఈసారి టోర్నీకి వేదిక కానున్న అన్ని స్టేడియాల్లో ఓపెనింగ్ సెర్మనీ నిర్వహించాలని బోర్డు ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఆయా స్టేడియాల్లో జరగనున్న తొలి మ్యాచ్?లో ఈవెంట్? ఉంటుందని తెలిసింది.

# సీఎస్కేపై మండిపడ్డ రోహిత్ శర్మ!



ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఓపెనింగ్ మ్యాచ్ కేకేఆర్ వర్సెస్ ఆర్సీబీ మధ్య జరగనుంది. ఆ తర్వాత మార్చిన 23న హైదరాబాద్ వేదికగా %హా=ఎ జం ==%, చెన్నైలో %వీ× జం జూఖ% మ్యాచ్ జరగనుంది. అయితే వీటిలో మిగతా మ్యాచులతో పోలిస్తే ముంబయి వర్సెస్ సీఎస్కే మ్యాచ్ కు ఉన్న క్రేజ్.. భారీ స్థాయిలో ఉంటుందన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే టికెట్లు కూడా ఆన్‌లైన్‌లో హాట్ కేకుల్లో అమ్ముడుపోయాయి. ఈ సందర్భంలో రోహిత్ శర్మ.. సీఎస్కేపై కోపంతో గాజు గ్లాసును పగులగొట్టిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మ్యాచులు ప్రారంభానికి ముందు బ్రాడ్‌కాస్టర్స్.. క్రికెట్ ఫ్యాన్స్ లో మరింత జోష్ పెంచేందుకు సరికొత్త ప్రోమోలు కూడా విడుదల చేస్తున్నారు. అలా తాజాగా సీఎస్కే - ముంబయి ఇండియన్స్ మ్యాచ్ కు సంబంధించి ఓ సూపర్ ప్రోమో విడుదలై క్రికెట్ అభిమానులను తెగ ఆకట్టుకుంటోంది. ఈ ఫన్నీ ప్రోమోలో రోహిత్ శర్మ - హార్దిక్ పాండ్య కనిపించి ఫన్ క్రియేట్ చేశారు. మన మొదటి మ్యాచ్ ఎప్పుడు అని రోహిత్ అడగగా.. హార్దిక్ వెయిటర్ ను పిలిచి, అనంతరం సండే, సీఎస్కేతో ఉందని చెబుతాడు.





# చిరంజీవికి ముద్దు ఇచ్చిన అభిమాని

తరాలు మారిన మెగాస్టార్ క్రేజ్ ఏమాత్రం తగ్గదు. ఆయన సినిమాలు ఎప్పటికీ ప్రేక్షకులకి మంచి వినోదం పంచుతూనే ఉంటాయి. మెగాస్టార్ చిరంజీవి జర్నీ దాదాపు ఐదు దశాబ్దాలుగా సాగుతుంది. చిరంజీవి 1978లో నటుడిగా మారారు. పునాదిరాళు చిత్రంలో నటించి నటుడిగా మారిన చిరంజీవి ఆ తర్వాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం లేదు. మెగాస్టార్‌గా ఇండస్ట్రీని ఏలుతున్నారు. ఇప్పటికీ చిరంజీవి యువకులకి పోటీగా సినిమాలు చేస్తూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. ఇక ఆయన అభిమాన గణం రోజు రోజుకి పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ఆయనకి మన ఇండియాలోనే కాదు విదేశాలలోను భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంది. అమెరికాలో ఉన్న డాక్టర్ ఇస్మాయిల్ సుహైల్ పెనుకొండ మెగాస్టార్ చిరంజీవికి డై హార్డ్ ఫ్యాన్ కాగా, ఆయన తన టెస్లా కారుకు 'మెగాస్టార్' అని వచ్చేలా నంబర్ ప్లేట్ వేయించుకున్నాడు. టోటల్ టెక్సాస్ లో చూస్తే ఈ నంబర్ ప్లేట్ ఉన్న కారు ఇదొక్కటే ఉంటుంది. మనోడు చిరంజీవిపై ఎప్పటికప్పుడు తన అభిమానం చూపిస్తూ ఉంటారు. ఇక చిరంజీవి రీసెంట్‌గా యూకే పార్లమెంట్‌లో లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డును అందుకోవడానికి లండన్ వెళ్లారు. ఆయన హీత్రూ విమానాశ్రయంలో దిగగానే, అభిమానులు, తెలుగు ప్రవాసులు చిరుకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడికి భారీగా చేరుకున్నారు. అయితే ఒక మహిళా అభిమాని చిరంజీవి బుగ్గపై ముద్దు పెట్టుకోవడం ద్వారా తన అభిమానాన్ని చాటుకుంది.. ఇప్పుడు ఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. చిరంజీవిని ముద్దు పెట్టుకున్న మహిళ కుమారుడు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్‌లో సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "చిన్నప్పుడు, నేను చిరంజీవిని కలవాలని పట్టుబట్టేవాడిని. ఈరోజు, నా తల్లిని అతనిని కలవడానికి తీసుకెళ్లాను" అని రాసుకొచ్చారు. ఈ పిక్ ప్రతి ఒక్కరిని ఆకట్టుకుంటుంది. అయితే మహిళా అభిమాని ముద్దు పెడుతున్న సమయంలో చిరు చిన్న చిరునవ్వు నవ్వడం ఫొటోలో గమనించవచ్చు. ఇక బుధవారం సాయంత్రం చిరంజీవిని యూకే పార్లమెంట్‌లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కరించనున్నారు. నాలుగు దశాబ్దాలుగా సినిమా, సామాజిక సేవకు ఆయన చేసిన కృషికి గాను ఆయనకి ఈ గుర్తింపు దక్కింది.





# ఆ సినిమా ఇంకా బలంగా ఉంటే చేస్తా : షాలినీ పాండే


'అర్జున్‌రెడ్డి' సినిమాలో కథానాయిక షాలినీ పాండే పోషించిన 'ప్రీతి' పాత్రను ఇష్టపడని ప్రేక్షకుడు ఉండడు. ఓ విధంగా ఆ సినిమా విజయంలో ఆ పాత్ర ప్రభావం చాలా ఉంది. ఆ తర్వాత మళ్లీ ఆ స్థాయి పాత్ర షాలినీకి రాలేదనే చెప్పాలి. అయితే.. రీసెంట్‌గా ఆమె 'డబ్బా కార్టెల్' వెబ్‌సిరీస్‌లో నటించారు. ఆ సిరీస్ ఓటీటీలో పెద్ద హిట్. అందులో బలమైన మహిళగా కనిపించి, ప్రశంసలందుకుంటున్నది షాలినీ పాండే. ఈ సందర్భంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో 'మరోసారి 'అర్జున్‌రెడ్డి' లాంటి సినిమాలో ప్రీతి తరహా పాత్ర చేయాల్సివస్తే చేస్తారా?' అని ఓ విలేకరి అడగ్గా.. 'నేను కెరీర్ ప్రారంభించిన తొలినాళ్లలో చేసిన సినిమా అది. ఇప్పుడు ఆ పాత్ర గురించి ఆలోచిస్తే అమాయకంగా అనిపిస్తుంది. ఆ పాత్రను ఇంకాస్త బలంగా రాయొచ్చేమో అనుకుంటున్నా. మరోసారి ఆ తరహా పాత్ర వస్తే చేయనని చెప్పను కానీ.. దర్శకుడితో మాట్లాడి కొన్ని మార్పులు చేయించుకొని అప్పుడు చేస్తా. అంతేకాదు, అప్పటికంటే ఇప్పుడు నటిగా పరిణితి చెందాను కాబట్టి ఇంకాస్త భిన్నంగా చేయడానికి ప్రయత్నిస్తా.' అంటూ చెప్పుకొచ్చింది షాలినీ పాండే.



# శబరిమల అయ్యప్ప స్వామిని దర్శించుకున్న మోహన్‌లాల్

భారతదేశంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఒకటైన కేరళలోని శబరిమల అయ్యప్ప స్వామిని మలయాళ స్టార్ నటుడు మోహన్ లాల్ దర్శించుకున్నాడు. మాల ధరించిన లల్లేట్టన్ ఇరుముడి కట్టుకుని కాలినడకలో అయ్యప్ప దర్శనంకి వచ్చాడు. ఆలయంకి చేరుకున్న మోహన్‌లాల్ 18 మెట్లు ఎక్కి ఆ మణికంఠుడిని దర్శించుకున్నాడు. ఇక మోహన్ లాల్ రాకతో ఆలయ అధికారులు అతడికి ఘనస్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా ఇందుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. మోహన్ లాల్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. మలయాళంలో 2019లో విడుదలై సూపర్ హిట్ అందుకున్న సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటి స్తున్నారు. ఈ సినిమా మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా హిట్టు అవ్వాలని కోరుకుంటూ మెహన్ లాల్ అయ్యప్ప దర్శనం చేసు కున్నట్లు తెలుస్తుంది.





# వరుస సినిమాలలో దూసుకెళ్తున్న మీనాక్షిచౌదరి

మీనాక్షి చౌదరి.. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది.హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. మీనాక్షి చౌదరి. సుశాంత్ 'ఇచ్చట వాహనములు నిలుపరాదు' మూవీతో టాలీవుడ్‌ను పలకరించిన ఈ ముద్దుగుమ్మ.. ఆ తర్వాత మాస్ మహారాజా రవితేజ హీరోగా చేసిన 'ఖిలాడీ'లో నటించి మెప్పించింది. మాస్ పాటకు స్టెప్పులేసి అదరహో అనిపించింది. హాట్ హాట్ అందాలతో కుర్రాళ్లను గిలిగింతలు పెట్టింది. ఆ తర్వాత అడివి శేష్ సరసన 'హిట్-2'లో చేసింది. కెరీర్ బిగినింగ్ లో కాస్త స్లోగా సినిమాలు చేసిన ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకుపోతుంది. కెరీర్ స్టార్టింగ్ లోనే సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మహేష్ బాబు నటించిన గుంటూరు కారంలో నటించి మెప్పించింది. ఇవి కాక రీసెంట్ గా విశ్వక్ సేన్, వరుణ్ తేజ్, దుల్కర్ సల్మాన్ హీరోలు సినిమాల్లో నటించి మెప్పించింది. రీసెంట్ సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో భారీ హిట్ అందుకుంది. అలాగే కొన్ని తెలుగు సినిమాలను ఓకే చేసింది. ఇక సోషల్ మీడియా ఈ బ్యూటీ పంచుకునే ఫోటోలు కుర్రాళ్లను తెగ కవ్విస్తున్నాయి. ఇలాంటి లవర్ మనకు రావాలి అంటూ కామెంట్స్ చేస్తున్నారు నెటిజన్స్. తన అందంతో అంతలా నెటిజన్స్ ను ఆకట్టుకుంటుంది ఈ చిన్నది.

# స్టార్ హీరో ప్రేమలో పడ్డ నిధిఅగర్వాల్



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది పెళ్లి చేసుకొని కొత్త జీవితాలను ప్రారంభిస్తున్నారు. అలాగే కొంతమంది లవ్ ఎఫైర్స్ తో వార్తల్లో నిలుస్తున్నారు. చాలా మంది ముద్దుగుమ్మలు ప్రేమలో తేలిపోతున్నారు. కొంతమంది బిజినెస్ మ్యాన్స్ తో ప్రేమాయణం సాగిస్తుంటే మరికొంతమంది మాత్రంతోటి నటులతో ప్రేమలో తేలిపోతున్నారు. అలాగే ఇప్పుడు ఓ క్రేజీ బ్యూటీ స్టార్ హీరోతో ప్రేమలో పడ్డట్టు వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పుడిప్పుడే ఇండస్ట్రీలో స్టార్ డమ్ అందుకుంటున్న ఈ బ్యూటీ.. అప్పుడే హీరోతో ప్రేమలో పడటంతో అది కూడా ఓ సీనియర్ హీరోతో ప్రేమాయణం సాగించడంతో అభిమానులు కాస్త నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అమ్మడి కెరీర్ ఖతమ్ అవుతుందని కొందరు నెటిజన్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతకూ ఆ యంగ్ బ్యూటీ ఎవరు.? ఆమె ప్రేమించిన సీనియర్ హీరో ఎవరు.? అనేది చూద్దాం. తెలుగులో ఎంతో మంది హాట్ బ్యూటీలు ఉన్నారు. ప్రస్తుతం దూసుకుపోతున్న యంగ్ హీరోయిన్స్ వారిలో నిధి అగర్వాల్ ఒకరు. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ కు వచ్చింది ఈ వయ్యారి భామ. ఈ ముద్దుగుమ్మ తన అందంతో కుర్రకారును కట్టిపడేసింది. అక్కినేని యంగ్ హీరో నాగ చైతన్య హీరోగా నటించిన సవ్యసాచి సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది నిధి. భారీ అంచనాల మధ్య విడుదలైన ఆ సినిమా అంతగా ఆకట్టుకోలేకపోయింది. ఆతర్వాత అక్కినేని అఖిల్ తో మజ్ను అనే సినిమా చేసింది. ఆ సినిమా కూడా నిరాశపరిచింది. దాంతో ఈ బ్యూటీకి ఇక అవకాశాలు రావడం కష్టమే అని అనుకున్నారు అంతా.. ఆతర్వాత డైనమిక్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ తెరకెక్కించిన ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హిట్ అందుకుంది. ఇక ఈ సినిమాలో నటనతో పాటు గ్లామర్ పరంగాను ఆకట్టుకుంది. డబుల్ ఇస్మార్ట్ సినిమాలో నిధి అందాలకు కుర్రకారు ఫిదా అయ్యారు. ఈ సినిమా హిట్ అయినా కూడా నిధికి అంతగా ఆఫర్స్ రాలేదు. మహేష్ బాబు ఫ్యామిలీ నుంచి వచ్చిన హీరో అశోక్ గల్లా నటించిన హీరో అనే సినిమా చేసింది. ఇక ఇప్పుడు ఈ భామ వరుసగా రెండు భారీ సినిమాలు చేస్తోంది. కెరీర్ ఖతం అయ్యింది అని అనుకునేలోగా ఇద్దరూ బడా స్టార్స్ సినిమాలో ఛాన్స్ అందుకుంది. నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న హరిహరవీరమల్లు సినిమాలో హీరోయిన్ గా చేస్తోంది. అలాగే ప్రభాస్ మారుతి దర్శకత్వంలో వస్తున్న రాజా సాబ్ సినిమాలోనూ నటిస్తుంది. అయితే నిధి అగర్వాల్ తమిళ్ హీరో శింబుతో ప్రేమలో పడిందని ఆమధ్య వార్తలు వచ్చిన విషయం తెలిసిందే.


Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written